# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 337, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 18 - ఫిబ్రవరి - 2025




## ఢిల్లీలో ప్రభుత్వాన్ని నడిపే సామర్థ్యం గల నేతలు బీజేపీలో లేరు


2

- బీజేపీ నుండి గెలిచిన ఎమ్మెల్యేల్లో ఎవరికీ పాలనా సామర్థ్యం లేదని చురక
- 48 మందిలో ఒక్కరిపై కూడా మోదీకి విశ్వాసం లేదన్న అతిషి
- ప్రభుత్వాన్ని నడిపే సత్తా లేనివారు ప్రజల అభివృద్ధి కోసం ఎలా పని చేస్తారని ప్రశ్న




# దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారు

- తిరుపతిలో సీఎం చంద్రబాబు
- తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని వ్యాఖ్యలు



తిరుపతి: తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు (ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో)ను ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్నారని చంద్రబాబు కొనియాడారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని, దేశంలో యువత ఎక్కువగా ఉండడం మనకు మరో అదృష్టమని అన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో ఒకటి లేదా రెండో స్థానానికి ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. టెక్నాలజీ సాయంతో ఆలయాల్లో కార్యక్రమాలు సులభతరం అవుతున్నాయని అన్నారు. దేవుడి పేరిట సమాజానికి సేవ చేసేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారని తెలిపారు.

### కుంభమేళాలో బ్రాహ్మణులకు వస్త్రదానం

## చేసిన మంత్రి లోకేశ్ దంపతులు



- యూపీలోని ప్రయాగరాజ్ లో మహా కుంభమేళా
- కుటుంబ సమేతంగా తరలి వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్
- త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించిన వైనం

అమరావతి: ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, మిగతా..2లో



2

### 52 కోట్ల మంది

## పుణ్య స్నానాలు

- కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి...
- ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రికార్డుస్థాయిలో భక్తులు
- జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా

### మోదీ బీసీ అయితే మాకేంది?

## ఓసీ అయితే మాకేంది?

- బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అన్న కవిత
- కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని మండిపాటు
- రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని వ్యాఖ్య



హైదరాబాద్: బీసీ కులగణన అంశం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మిగతా..2లో

# ప్రతి ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయం సాధించాలి

### పార్టీ నేతలకు చంద్రబాబు దిశా నిర్దేశం

- ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు సమీక్ష
- ప్రతి ఎన్నిక పరీక్ష వంటిదేనని ప్రతి ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయం సాధించాలి
- ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం
- విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు
- బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం
- ఎన్నికలకు ఇక 10 రోజులు మాత్రమే సమయం ఉంది




దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నామని దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామని, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించామని, ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. మిగతా..2లో

### శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు

## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

ఈ నెల 26న మహా శివరాత్రి




శ్రీశైలంలో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు బ్రహ్మోత్సవాలు

2

సీఎం చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందించిన శ్రీశైలం ఆలయ ఈవో

# తిరుపతిలో ఘనంగా ప్రారంభమైన టెంపుల్ ఎక్స్‌పో

- ఎక్స్పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్షాపులు జరగనున్నాయి
- 58 దేశాల నుంచి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతాల భక్తి సంస్థల ప్రతినిధులు పలువురు




తిరుపతి: ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో మిగతా..2లో

### కేసీఆర్ ఆమరణ దీక్షతో

## ఢిల్లీ పీఠాన్ని కదిలించారు

- కేసీఆర్ దీక్ష చేశారు కాబట్టే 2009 డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందన్న హరీశ్ రావు
- తెలంగాణ ప్రక్రియను ప్రకటిస్తేనే దీక్షను విరమిస్తానని కేసీఆర్ ఆ రోజు చెప్పారని వెల్లడి
- ఫిబ్రవరి 17 ఎంత ముఖ్యమో, నవంబర్ 29 అంతే ముఖ్యమన్న హరీశ్ రావు





హైదరాబాద్: కేసీఆర్ పదిహేనేళ్ల క్రితం ఆమరణ నిరాహార దీక్షకు దిగి ఢిల్లీ పీఠాన్ని కదిలించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు

### ఏపీలో 9 రోజుల పాటు కేంద్ర బడ్జెట్ పై మేధావుల చర్చలు




- ఇటీవల వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం
- నేటి నుంచి ఏపీలో మేధావుల చర్చలు
- పలు నగరాల్లో సమావేశాలకు హాజరుకానున్న కేంద్రమంత్రులు, ఎంపీలు




### ఇంకెన్ని పిటిషన్లు వేస్తారు?..

- ప్రార్థనా స్థలాల అంశంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- పిటిషన్లకు ఒక ముగింపు ఉండాలి'
- దాఖలైన కొత్త పిటిషన్లను విచారణ చేపట్టదని స్పష్టం

### జగన్ ఎంతటి ఆర్థిక విధ్వంసం సృష్టించారో


# ఈ గణాంకాలే నిదర్శనం

- జగన్ సృష్టించిన ఆర్థిక విధ్వంసం అంతాఇంతా కాదన్న లోకేశ్
- అందినకాడికి అప్పులు చేశారని మండిపాటు
- జగన్ చేసిన అప్పులపై కట్టాల్సిన వడ్డీ రూ. 24,944 కోట్లకు చేరిందని విమర్శ

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై మంత్రి నారా లోకేశ్ మరోసారి ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ



ఐదేళ్ల పాలనలో జగన్ సృష్టించిన ఆర్థిక విధ్వంసం అంతాఇంతా మిగతా..2లో




### అయోధ్యకు పోటెత్తుతున్న భక్తులు.. కిక్కిరిసిన శ్రీరామ జన్మభూమి దర్శన మార్గ్



### భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం!

- దేశంలో ఓటింగ్ పెంచేందుకు 21 మిలియన్ డాలర్ల అమెరికా నిధులు
- వాటిని నిలిపివేస్తున్నట్లు డోజ్ విభాగం ప్రకటన
- దేశ ఎన్నికల్లో బయటి శక్తులు జోక్యం చేసుకోవడమేనన్న బీజేపీ

# 52 కోట్ల మంది పుణ్య స్నానాలు

యూపీ: యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. కోట్లాదిగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో కుంభమేళా ప్రారంభమైన గత నెల 13వ తేదీ నుంచి ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు అధికారులు వెల్లడించారు. త్రివేణి సంగమంలో ఇప్పటి వరకూ 52 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు సృష్టించింది. కాగా, జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా... ఈ నెల 26 వరకు కొనసాగనుంది. దాదాపు 45 రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి దాదాపు 40 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ముందుగా అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు.

# ఇంకెన్ని పిటిషన్లు వేస్తారు?..

● ప్రార్థనా స్థలాల అంశంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ : ప్రార్థన స్థలాలకు సంబంధించిన అంశంలో కొత్త పిటిషన్లు దాఖలు చేయడంపై సుప్రీంకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది. సోమవారం ప్రార్థన స్థలాల చట్టం 1991 కింద దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టే సమయంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇలాంటి పిటిషన్లకు ఒక ముగింపు ఉండాలి' అని వ్యాఖ్యానించింది. ఇదే అంశంపై దాఖలైన కొత్త పిటిషన్లను విచారణ చేపట్టబోమని స్పష్టం చేసింది.అయితే అదనపు అంశాలను జతచేస్తూ కొత్తగా పిటిషన్ దాఖలు చేయడం అనుమతించింది. కానీ ఇప్పటివరకు దాఖలు చేసిన కొత్త పిటిషన్లపై ఎలాంటి నోటీసు ఇవ్వలేదు. కాంగ్రెస్, మజ్లిస్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీలు 1991 ప్రార్థనా స్థలాల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్ల తరుపున సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ తన వాదనల్ని వినిపిస్తున్నారు.ఇక విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో కొత్త పిటిషన్లు దాఖలు చేయడానికి అనుమతించామని, కానీ ఇలాంటి వ్యాజ్యాలకు ఒక పరిమితి ఉండాలని గుర్తు చేసింది. ప్రార్థన స్థలాలకు సంబంధించిన కొత్త పిటిషన్లు దాఖలు చేస్తే.. అందులో కొత్త అంశాలను జోడించాలని, అలా అయితేనే వాటిని విచారణ చేపడతామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేసింది.

# భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం!

వాషింగ్టన్ : మన దేశ ఎన్నికల ప్రక్రియలో అమెరికా జోక్యం చేసుకునేందుకు యత్నించిందా? దేశంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు మునుపటి బైడెన్ సర్కారు 21 మిలియన్ డాలర్లు కేటాయించడం, తాజాగా ట్రంప్ సర్కారు వాటిని నిలిపివేయడం చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా ప్రభుత్వం అందజేసే 21 మిలియన్ డాలర్లను ఇక నుంచి నిలిపివేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ప్రకటించింది. 'అమెరికా పన్ను చెల్లింపుదారులు చెల్లించే ప్రతి డాలర్ సొంతానికి మాత్రమే కేటాయిస్తాం. మిగిలినవన్నీ రద్దు చేస్తున్నాం' అని ప్రకటించింది.

ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడమే

అమెరికా నిధులపై బీజేపీ ప్రతినిధి అమిత్ మాలవీయ స్పందించారు. ఇది కచ్చితంగా భారతదేశ ఎన్నికల ప్రక్రియలో బయటి శక్తుల జోక్యం చేసుకోవడమేనని అన్నారు. 'ఈ నిధుల వల్ల ఎవరికి ప్రయోజనం జరిగింది? కచ్చితంగా అధికార బీజేపీకి అయితే కాదు' అని ఆయన స్పష్టం చేశారు. గత యూపీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనానికి భంగం కలిగించే వ్యతిరేక శక్తులు భారత సంస్థలలోకి చొరబడటానికి వీలు కల్పించిందని ఆయన ఆరోపించారు. మన ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపే ఈ నిధులను కేంద్రంగా ఉండే బిలియనీర్, కాంగ్రెస్, గాంధీ కుటుంబ సన్నిహితుడు జార్జ్ సోరోస్ నీడ అలుముకోవడాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారతదేశ ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియ పారదర్శకంగా, అందరినీ కలుపుకుని సాగిందని, అప్పట్లో భారత ఎన్నికల ప్రక్రియ విదేశీ అవకతవకలకు అవకాశం లేదని ఆయన ఆరోపించారు. అయితే దీనిని కాంగ్రెస్ వర్గాలు ఖండించాయి. తన వైఫల్యాలను దాచుకోవడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నదని పేర్కొన్నాయి.

## అయోధ్యకు పోటెత్తుతున్న భక్తులు..

# కిక్కిరిసిన శ్రీరామ జన్మభూమి దర్శన మార్గ్

ఉత్తరప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయోధ్యకు భక్తులు పోటెత్తుతున్నారు. నిత్యం లక్షలాది మంది యాత్రికులు అయోధ్యకు తరలివస్తున్నారు. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని సందర్శిస్తున్నారు. ప్రస్తుతం యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళా జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో పుణ్యస్నానాల అనంతరం భక్తులు అట్నుంచి అటు అయోధ్య బాట పడుతున్నారు. అయోధ్యలో కొలువుదీరిన బాల రాముడిని దర్శించుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా అయోధ్యకు భక్తుల రద్దీ పెరిగినట్లు ఆలయ ట్రస్ట్ తెలిపింది. నిత్యం లక్షల్లో యాత్రికులు రామ్‌లల్లా దర్శనానికి వస్తున్నట్లు పేర్కొంది. భక్తులు రామ్ లల్లాతోపాటు హనుమాన్‌గర్హి ఆలయాన్ని సందర్శిస్తున్నట్లు తెలిపింది. ఇక భక్తులు అధిక సంఖ్యలో వస్తుండటంతో శ్రీరామ జన్మభూమి దర్శన మార్గ్ రద్దీగా మారింది. మరోవైపు భక్తుల రద్దీ నేపథ్యంలో రామ్ లల్లా దర్శన వేళల్లో అధికారులు మార్పులు చేశారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఆలయాన్ని భక్తుల దర్శనార్థం తెరిచి ఉంచనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెల్లడించింది. మొన్నటి వరకు ఆలయాన్ని ఉదయం 7 గంటలకు తెరిచేవారు. ఇప్పుడు ఓ గంట ముందు సాధారణ ప్రజల దర్శనం కోసం తెరుస్తున్నారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీన ప్రారంభమైన మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి రోజున ముగియనుంది. దాదాపు 45 రోజులపాటూ జరిగే ఈ మహా కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 50 కోట్ల మంది భక్తులు వస్తారని యూపీ ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు. ఇప్పటికే 53 కోట్ల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.

# ఏపీలో 9 రోజుల పాటు కేంద్ర బడ్జెట్ పై మేధావుల చర్చలు

అమరావతి: ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూ.50.65 లక్షల కోట్లతో 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఏపీలో 9 రోజుల పాటు కేంద్ర బడ్జెట్ పై మేధావులతో చర్చలు ఏర్పాటు చేశారు. ఈ చర్చలకు కేంద్రమంత్రులు, ఎంపీలు హాజరుకానున్నారు. నేటి (ఫిబ్రవరి 18) గుంటూరులో జరిగే చర్చకు కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు హాజరుకానున్నారు. ఫిబ్రవరి 19న తిరుపతిలో జరిగే సమావేశానికి కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ హాజరవుతారు. ఈ నెల 21న విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురి హాజరు కానున్నారు. ఈ నెల 22న విశాఖలో జరిగే సమావేశానికి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ హాజరవుతారు. అదే రోజున రాజమండ్రిలో జరిగే సమావేశానికి బీజేపీ ఎంపీ పురందేశ్వరి... కాకినాడలో జరిగే సమావేశానికి మరో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ హాజరుకానున్నారు. ఇతర సమావేశాల వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

## శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు

# సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి: ఈ నెల 26న మహా శివరాత్రిని పురస్కరించుకుని సుప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. తాజాగా, శ్రీశైలం మల్లన్న బ్రహోత్సవాలకు రావాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆలయ కమిటీ ఆహ్వానించింది. శ్రీశైలం బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు నిర్వహించనున్నారు. ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఆలయ వేద పండితులు సీఎం చంద్రబాబుకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ప్రసాదాన్ని అందించి వేదాశీర్వచనం పలికారు. సీఎంను కలిసిన వారిలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కూడా ఉన్నారు.

# కొత్త రేషన్ కార్డుల జారీకి ఏర్పాట్లు చేయండి



హైదరాబాద్: కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులైన వారు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అర్హులైన వారు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేయకుండా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీ చేయాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు డిజైన్లను పరిశీలించారు. కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికే లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన వారితో పాటు తమ రేషన్ కార్డులో కొత్తగా సభ్యులను చేర్చేందుకు కూడా దరఖాస్తు చేసుకున్న వారు ఉన్నారు. ఈ విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.


# దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారు

మొదటి పేజి తరువాయి




దేవుడికి సేవ చేయడం అన్నిటి కంటే ఎంతో గొప్పది అని పేర్కొన్నారు. తిరుమల బాలాజీ అంటే కోట్ల మంది భక్తులకు నమ్మకం, ప్రగాఢ విశ్వాసం అని వివరించారు. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచామని వెల్లడించారు. ఏడు నెలల్లోనే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రాష్ట్రంలోని అర్చకులకు వేతనాలు, వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రముఖ ఆలయాలకు కమిటీలు ఏర్పాటు చేసి కార్యక్రమాల నిర్వహణ చేపడుతున్నామని వివరించారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు... ప్రధాన ఆదాయ వనరులు కూడా అని అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రస్తుతం కాలంలో అందరూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎందరో భక్తులు రూ.కోట్లలో విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. విరాళాలను విద్య, వైద్యం, ఇతర సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని తెలిపారు. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, దేవాలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తిరుమలలో 75 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో ఆలయాలది ప్రధాన పాత్ర అని తెలిపారు. నాడు ఎన్టీఆర్ ఏపీ దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని చంద్రబాబు గుర్తుచేశారు. ఇవాళ నిత్యం లక్షల మంది అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని వివరించారు. దేశ విదేశాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు పెరుగుతున్నాయని, ఇంకా పెరగాలని ఆకాంక్షించారు. ఏపీలో దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

# ప్రతి ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయం సాధించాలి



అమరావతి : : ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించేలా నాయకులంతా సమిష్టిగా పనిచేయాలని చంద్రబాబు నాయుడు నేతలకు సూచించారు. ప్రతి ఎన్నిక పరీక్ష వంటిదేనని ప్రతి ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయం సాధించాలన్నారు. మూడు పార్టీల అభ్యర్థులు కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలని, ఓటర్లను చైతన్యపరచాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పు ఇచ్చారు. దీనికి కారణం ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకమని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అది కనిపించాలన్నారు.ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నామని వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించామని పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చామని చంద్రబాబు నేతలకు వివరించారు.బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించామన్నారు. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నామని దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు.యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామని, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నట్టు చెప్పారు.గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించామని, ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నట్టు చెప్పారు.ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టిందని చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఎన్నికలకు ఇక 10 రోజులు మాత్రమే సమయం ఉందని మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలన్నారు.అన్ని పార్టీల నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే మెరుగ్గా ఉండాలని చంద్రబాబు సూచించారు.

## జగన్ ఎంతటి ఆర్థిక విధ్వంసం సృష్టించారో

# ఈ గణాంకాలే నిదర్శనం

మొదటి పేజి తరువాయి

విధ్వంసం అంతాఇంతా కాదని అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. అందినకాడికి అప్పులు చేశారని విమర్శించారు. 58 ఏళ్ల పాటు అందరు ముఖ్యమంత్రులు కలిపి చేసిన అప్పుపై 2019 నాటికి రూ. 14,155 కోట్ల వడ్డీ చెల్లిస్తుండగా... జగన్ పాలించిన ఐదేళ్ల కాలానికి అంటే 2024 నాటికి అప్పులపై కట్టాల్సిన వడ్డీ రూ. 24,944 కోట్లకు చేరిందని చెప్పారు. అందరు ముఖ్యమంత్రులు చేసిన అప్పుపై కట్టిన వడ్డీ కంటే ఐదేళ్లలో జగన్ చేసిన అప్పుపై కట్టే వడ్డీనే దాదాపు రూ. 11 వేల కోట్లు అధికమని తెలిపారు. జగన్ ఎంతటి ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించారో ఈ గణాంకాలే నిదర్శనమని చెప్పారు.

# తిరుపతిలో ఘనంగా ప్రారంభమైన టెంపుల్ ఎక్స్‌పో

తిరుపతి: ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్పో ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ పాల్గొన్నారు. ఈ ఎక్స్పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్షాపులు జరగనున్నాయి. టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రతిష్టాన్ సహకారంతో తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ దేవాలయాల సమావేశ ఎక్స్‌పో కొనసాగనుంది. మూడు రాష్ట్రాల సీఎంలు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుతో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కన్వెన్షన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హార్దిక అభినందనలు తెలుపుతూ రాసిన లేఖను నిర్వాహకులు చదివి వినిపించారు. దేవాలయాల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను తెలియజేసే ఈ ప్రత్యేక జ్ఞాన పంచన కార్యక్రమంలో నిపుణుల నేతృత్వంలో చర్చలు, ప్రదర్శనలు, వర్క్‌షాపులు, మాస్టర్‌క్లాసులు- టెంపుల్ టాక్స్ జరుగనున్నాయి. 58 దేశాల నుంచి హిందూ, సిక్కు, బౌద్ధ, జైన మతాల భక్తి సంస్థల ప్రతినిధులు పలువురు పాల్గొంటారు. ITCX ద్వారా 58 దేశాల్లో 1,581 దేవాలయాలను ఒకే వేదికపై అనుసంధానించడం ఈ కార్యక్రమం ద్వారా చేపట్టనున్నారు. ఈ కన్వెన్షన్‌లో పునరుత్పాదక ఇంధనం, దేవాలయ పాలన, దేవాలయ ఆర్థిక వ్యవస్థ, స్మార్ట్ టెంపుల్ పరిష్కారాలు వంటి అంశాలపై సెమినార్లు నిర్వహిస్తారు.

## సాగునీటిపై రైతులకు గుడ్ న్యూస్

# చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణజలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. టెలీమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు. టెలీ మెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలీమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## మోదీ బీసీ అయితే మాకేంది?

# ఓసీ అయితే మాకేంది?

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణ కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కలపై జరుగుతున్న చర్చను పక్కదోవ పట్టించడానికి... మోదీ బీసీనా? కాదా? అనే చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని విమర్శించారు. రాహుల్ గాంధీది ఏ మతమంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ చర్చను కొనసాగించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది? అని కవిత అన్నారు. బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అని చెప్పారు. పక్కా లెక్కలతో అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లు పెట్టాలని... దాన్ని కేంద్రంలో బీజేపీ ఆమోదించాలని అన్నారు. ఇది చేయకుండా మోదీ కులం గురించి, రాహుల్ మతం గురించి మాట్లాడుకుంటున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలను మోసం చేయవద్దని హెచ్చరించారు. వంకర టింకర మాటలు మాట్లాడుతూ ప్రజలను రేవంత్ రెడ్డి ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు. 14 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తోందని అన్నారు. ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే... కేసీఆర్ ను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో, తన శక్తియుక్తులతో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళతారని అన్నారు.

## ఢిల్లీలో ప్రభుత్వాన్ని నడిపే

## సామర్థ్యం గల నేతలు బీజేపీలో లేరు: అతిషి


ఢిల్లీ: ముఖ్యమంత్రి పదవిని చేపట్టి ప్రభుత్వాన్ని నడిపే సామర్థ్యం గల నేతలు ఎవరూ లేనందునే బీజేపీ ఇంకా అభ్యర్థిని ప్రకటించడం లేదని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిషి ఎద్దేవా చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దాదాపు పది రోజుల క్రితం వెలువడ్డాయి. విజయం సాధించిన బీజేపీ... సీఎం అభ్యర్థిని మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. ఈ నేపథ్యంలో అతిషి స్పందించారు. ఎన్నికల్లో గెలుపొందిన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒక్కరిపై కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విశ్వాసం లేదని విమర్శించారు. అందుకే కొత్త ముఖ్యమంత్రిని ప్రకటించడానికి బీజేపీ వెనుకడుగు వేస్తోందన్నారు. దేశ రాజధానిలోనే ప్రభుత్వాన్ని నడిపే సత్తాలేని వారు ఇక ప్రజల అభివృద్ధి కోసం ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. కాగా, ఈ నెల 20న కొత్త ప్రభుత్వం కొలువుదీరనుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

# కేసీఆర్ ఆమరణ దీక్షతో ఢిల్లీ పీఠాన్ని కదిలించారు

హైదరాబాద్: కేసీఆర్ పదిహేనేళ్ల క్రితం ఆమరణ నిరాహార దీక్షకు దిగి ఢిల్లీ పీఠాన్ని కదిలించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ ఆ రోజు దీక్ష చేశారు కాబట్టే 2009 డిసెంబర్ 9 రోజున తెలంగాణకు అనుకూలంగా ప్రకటన వచ్చిందని అన్నారు. కేసీఆర్ దీక్షకు పూనుకోకుంటే తెలంగాణ ప్రకటన వచ్చి ఉండేది కాదని ఆయన అన్నారు. నిరాహార దీక్ష విరమించాలని నాటి కేంద్రమంత్రి చిదంబరం విజ్ఞప్తి చేస్తే, తెలంగాణ ప్రక్రియ ప్రారంభిస్తున్నామని చెబితే మాత్రమే విరమిస్తానని కేసీఆర్ స్పష్టం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు దీక్ష సమయంలో కేసీఆర్‌ను చూసి తమకు కళ్ల వెంట నీళ్లు వచ్చాయన్నారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన వివరాలను జయశంకర్ తన స్వహస్తాలతో రాసి ఢిల్లీకి పంపిస్తే, దానినే చిదంబరం ఢిల్లీ నుండి ప్రకటించారని చెప్పారు. ఫిబ్రవరి 17 (కేసీఆర్ పుట్టిన రోజు) మనకు ఎంత ముఖ్యమో నవంబర్ 29 అంతే ముఖ్యమని ఆయన అన్నారు. చరిత్ర పుటల్లో ఈ రెండు తేదీలు మనకు ముఖ్యమే అన్నారు. కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అని ఆ రోజు (2009 నవంబర్ 29) కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారని గుర్తు చేశారు. మనం మహాత్మా గాంధీ సత్యాగ్రహం, పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్షలు చూశామని, కేసీఆర్ కూడా అలాగే నిరాహార దీక్ష చేశారని అన్నారు.

## కుంభమేళాలో బ్రాహ్మణులకు

## వస్త్రదానం చేసిన మంత్రి లోకేశ్ దంపతులు



మొదటి పేజి తరువాయి

అమరావతి: బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేశ్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు... ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం అని... నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక అని లోకేశ్ పేర్కొన్నారు. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకమని అభిప్రాయపడ్డారు. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేశ్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి బయలుదేరి వెళ్లారు.

# కొల్లేరు సమస్యపై చర్చించడానికి 20న చంద్రబాబు గారిని కలుస్తున్నా

## - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి




ఏలూరు, శుభోదయం న్యూస్, ఫిబ్రవరి 17: సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యపై చర్చించడానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యేలతో కలిసి ఈనెల 20న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గారిని కలుస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో చర్చించిన అనంతరం కొల్లేరు సమస్య పరిష్కారానికి ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై స్పష్టత వస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారు అండగా ఉంటారని, ఏలాంటి ఆందోళన చెందవద్దని ఎంపీ పేర్కొన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో కొల్లేరు సమస్య పరిష్కారానికి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందని, అయితే గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టనట్లు వ్యవహరించి కొల్లేరు ప్రాంత ప్రజలకు తీరిన అన్యాయం చేశారని ఎంపీ ఆరోపించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరు వల్ల ప్రస్తుతం కొల్లేరు ప్రాంత ప్రజల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజలు తమ ఎదుట వ్యక్తం చేసిన ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు దిద్దుబాటు చర్యలు చేపట్టారని ఎంపీ వెల్లడించారు. మొదట ప్రజల తరఫున సుప్రీంకోర్టులో పిటిషన్ వేయలని భావించగా, న్యాయ నిపుణుల సలహా మేరకు ప్రభుత్వమే పిటిషన్ దాఖలు చేస్తుందని ఎంపీ తెలిపారు. అలాగే మరోసారి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరుగుతుందని ఎంపీ పేర్కొన్నారు.

### రెండేళ్లలో పోలవరం పూర్తి

రానున్న రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని ఎంపీ ఆరోపించారు. అలాగే చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ విషయంలో న్యాయపరమైన అవరోధాలు అధిగమించిన మరుక్షణం నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి ఎంపీ తెలిపారు.

### 8 నెలలో ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన ఎనిమిది నెలల్లోనే ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల మొత్తాన్ని పెంచి మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని ఎంపీ తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను కూడా త్వరలోనే అమలు చేయడానికి ప్రభుత్వ సిద్ధంగా ఉందని ఎంపీ పేర్కొన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఒక్క పైసా మంజూరు చేయకపోవడంతో అధ్వానంగా ఉన్న రహదారులను తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఎంపీ వెల్లడించారు. జిల్లాలో స్మశానవాటిక భూముల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు రూ.4 కోట్లు మంజూరయ్యాయని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే పనులు చేపడతామని ఎంపీ తెలిపారు. అలాగే ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ఇప్పటికే రూ. కోటి మంజూరు కాగా, మరో రూ.3 కోట్లకు ప్రతిపాదన పంపినట్లు ఎంపీ చెప్పారు. నూతనంగా చేపట్టాల్సిన రహదారుల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు అధికారులు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించారని ఎంపీ స్పష్టం చేశారు.

# డ్రైనేజీ కాలువలు నిర్మించండి



యాడికి ఫిబ్రవరి 17 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ )మండలం కేంద్రంలోని నాగుల కట్ట వీధి శివాలయం దగ్గర ఉన్న కాలనీవాసులు తమ ప్రాంతంలోని డ్రైనేజీ క్లీన్ చేయాలని సోమవారం ఎమ్మార్వో ప్రతాప్ రెడ్డి మరియు ఎంపీడీవో వీర్రాజు కు అర్జీ ఇవ్వడం జరిగింది. కాలనీ యందు శివాలయం దగ్గర డ్రైనేజీ కాలువలు కోసము గుంతలు తీసినారు. కానీ వాటి పనులు నిలిచిపోగా వాటియందు మురుగు నీరు అంతా స్టోరేజీ అవుతూ దుర్వాసన ఎక్కువ అవుతున్నదని, వాటి



వలన శివాలయమునకు వచ్చు భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.కావున మాపై దయవుంచి మురుగు కాలువ పనులు పూర్తి చేసి కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు అందరము కలిసి విజ్ఞప్తి చేస్తున్నామని అర్జీలో రాస్కొచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పీపుల్ హ్యూమన్ రైట్స్ కమిటీ డిస్టిక్ సెక్రటరీ జి. నారాయణ స్వామి,చంద్రమౌళి,నాగరాజు, రామాంజనేయులు,నాగేష్‌దేవేంద్ర,వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

# పింఛను ఇప్పించి ఆదుకోండి :వృద్ధురాలు వేడుకలు



వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): డక్కిలి మండలంలోని డి వడ్డిపల్లి గ్రామానికి చెందిన వెలికింటి రావమ్మ 78 సంవత్సరాలు తనకు పింఛను ఇప్పించి ఆదుకోవాలని అధికారులను వేడుకుంటుంది. భర్త చెంచయ్య మరణించిసంవత్సరం దాటింది కూర్చుంటే లెగవలేని వృద్ధాప్యం వెంటాడుతుంది ఉన్న ఒక్క కుమారుడు కూలి పనులు చేస్తూ అతని కాపురాన్ని నెగ్గుకు రావడమే కష్టంగా ఉంది. కోడలు నాలుగు మెతుకులు గిన్నెలో వేస్తేనే తినే పరిస్థితి ఆరోగ్యం బాగో లేకఆస్పత్రికి వెళ్దామంటే ఒక్క రూపాయి ఇచ్చేవారు లేరు, భర్త మరణించిన అనంతరం ఆయనకు వస్తున్న పింఛను తనకు ఇప్పించాలని సచివాలయ అధికారులను అడిగినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు తనపై దయ సూపి వృద్ధాప్య పింఛను ఇప్పించి ఆదుకోవాలని వృద్ధురాలు వేడుకుంటుంది.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్



పెదపాడు, శుభోదయం న్యూస్, ఫిబ్రవరి 17: ఏలూరు జిల్లా పరిధిలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్ధించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పెదపాడు మండలం సీతాపురంలో శ్రీ భద్రాద్రి సీతారామచంద్రస్వామి మరియు శ్రీ బాలాంబిక సమేత అమృత మృతుంజాయశ్వర స్వామి వార్ల నూతన ఆలయ, విగ్రహ, శిఖర ద్వాజస్తంభ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అనంతరం ఎంపీ మహేష్ కుమార్ స్వామివార్లను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులతో కలసి ఎంపీ మహేష్ కుమార్ అన్నసమారాధన ప్రారంభించారు.

# ఆధ్యాత్మిక కోలాహలం.. మిట్టగుడిపాడు తిరునాళ్ల వేడుక

## - శాస్త్రోక్తంగా స్వామివార్ల కల్యాణోత్సవం



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని మిట్టగుడిపాడు గ్రామ తిరునాళ్ల వేడుకను పురస్కరించుకుని వివిధ ఆలయాల్లో వేకువజామునే నిర్వహించిన విశేష పూజా కార్యక్రమాలకు, కల్యాణ మండపాలలో మంగళ వాయిద్యాలు,వేదమంత్రాల నడుమ పురోహితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన కల్యాణ వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం, శివాలయం, భ్రమరాంబ సమేత నాగేశ్వర స్వామి ఆలయాల్లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు,స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాలు తిలకించిన భక్తజనం ఆధ్యాత్మిక పరవశం చెందారు. ఈ సందర్భంగా రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి 17వ వార్షిక కళ్యాణోత్సవంలో పలువురు దంపతులు పీటలపై కూర్చొనగా కృష్ణ కాంత్ ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు వడ్డమాను రమణాచార్యులు, గొట్టిపాళ్ళ కృష్ణమాచార్యులు కల్యాణ క్రతువు నిర్వహించారు. ప్రాచీన భ్రమరాంబ సమేత నాగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు వెల్లటూరి నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల శాంతి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. శివాలయంలో భక్తుల నడుమ స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మేళ తాళాలతో, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయాలకు వచ్చిన భక్తులు స్వామివార్లకు నైవేద్యం సమర్పించారు. ప్రత్యేకంగా వేసిన పూలమాలలతో అలంకరించిన పెళ్లి పందిళ్లలో పట్టు వస్త్రాలంకరణలతో శోభితులైన ఉత్సవమూర్తుల కల్యాణ ఘట్టానికి విశేషంగా హాజరైన భక్తులు స్వామివార్లకు తలంబ్రాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులను గ్రామ వీధుల్లో ఊరేగించి గ్రామోత్సవం నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు నాలుగు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు.



# 18న నిత్య పూజ స్వామి తలనీలాల వేలం పాట

సిద్ధవటం, శుభోదయం న్యూస్ : సిద్ధవటం మండల పరిధిలోని వంతటిపల్లి గ్రామ లంకమల్ల అభయారం వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన మహాశివరాత్రి సందర్భంగా 25 2 25 నుండి 27 25 వరకు అనగా మూడు రోజులకు గాను భక్తాదులు సమర్పించే తలనీలాల వేలం పాట ఈ నెల 18వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు సిద్ధవటం రంగనాయక స్వామి ఆలయంలో ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని కార్ల నిర్వహణ అధికారి మోహన్ రెడ్డి తెలియజేశారు ఈ వేలం పాటలో పాల్గొనవలసిన వారు తలనీలాలకు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొన్నారు పూర్తి మొత్తం చెల్లించి డిపాజిట్ లో కలిపిన రసీదు పొందాలన్నారు.

# ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన పోలీసులు

సిద్ధవటం మండలం లేఖరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్ ): కడప పట్టణానికి చెందిన ఇద్దరు వ్యాపారస్తులపై సిద్ధవటం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు మండలంలోని కాజిపల్లి గ్రామానికి చెందిన రైతు భాస్కర్ రెడ్డి తన జీవనోపాధి కొరకు తన పొలంలో మేపుకుంటున్న 7 పొట్టేలు(జీవాలు) కడప నగరానికి చెందిన వ్యాపారస్తులు సుబ్బారెడ్డి,, భాష అనే ఇద్దరికీ గత ఏడాది జూలై మాసంలో 1, లక్ష, రూ కు విక్రయించాడు డబ్బులు పది రోజులు ఇస్తామని చెప్పి మోసం చేశారని, కడప ఎస్పీ కార్యాలయంలో స్పందనలో ఫిబ్రవరి 12వ తేదీన రైతు భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారించి ఇరువురి పైన కేసు నమోదు చేశారు.

# గిట్టుబాటు ధర సాధనకు పార్టీలకతీతంగా కలిసిరండి : సిపిఎం



బిట్రగుంట (శుభోదయం న్యూస్) : : రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటుధర కల్పించకపోవడంతో రైతు కుదేలవుతున్నాడని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకు రాష్ట్రప్రభుత్వం క్వింటాలుకు 500రూపాయలుబోనస్ గాకలిపి ఇస్తే,రైతుకుకొంతమేర వెసులుబాటుఅవుతుందని, గిట్టుబాటుధరసాధనకు పార్టీలకతీతంగారైతులందరూ కలసిరావాలనిరైతుసంఘం నాయకులుజిల్లారైతాంగానికి పిలుపునిచ్చారు.బోగోలు మండలంవిశ్వనాథరావుపేటలోని కేవిల్ నరసింహంభవనంలో సిపిఎంపార్టీమండలశాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన విలేకరులసమావేశంలోవారు మాట్లాడుతూ, ఈనెల22వతేదీన నెల్లూరుజిల్లావ్యాప్తంగారైతులు, రైతుసంఘంనాయకులుకలసి



భారీర్యాలీకలెక్టర్ కువినతిపత్రం సమర్పించడం జరుగుతుందన్నారు.ఎన్నికలకు ముందుమాదిరైతుసంక్షేమ ప్రభుత్వంఅనివూదరగొట్టే రాజకీయపార్టీలుఏవి రైతు సంక్షేమంకోసంకనీసంమాట్లాడిన పాపానపోవడంలేదన్నారు పై కార్యక్రమంలో సిపిఎంనాయకులు తుమ్మలవెంకయ్య,పి.శ్రీనివాసులు గడ్డంమాల్యాద్రి, షేక్ నూరుద్దీన్, రావిమాల్యాద్రితదితరులు పాల్గొన్నారు.

# తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజవర్గం ఏలూరు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలు..



ఏలూరు, శుభోదయం న్యూస్, ఫిబ్రవరి,17: తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజవర్గం ఏలూరు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఏలూరు జిల్లా పరిధిలో 42,282 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 24,704 మంది, మహిళలు 17,571 మంది, ట్రాన్స్ జెండర్లు 7గురు ఉన్నారు. వీరు ఓటుహక్కు వినియోగించుకునేందుకు 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కుకునూరు జిల్లా పరిషత్ పాఠశాల(పోలింగ్ కేంద్రం నెం.249), వేలేరుపాడు జిల్లా పరిషత్ పాఠశాల(250), జీలుగుమిల్లి జెడ్పి హైస్కూల్(251), బుట్టాయిగూడెం లోజెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(252,253), పోలవరంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(254, 255), కొయ్యలగూడెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలోరెండు పోలింగ్ కేంద్రాలు(262, 263), జంగారెడ్డిగూడెంలో జెడ్పిబాలుర హైస్కూల్లోనాలుగు పోలింగ్ కేంద్రాలు(264,265, 266,267), జంగారెడ్డిగూడెం శ్రీమతి గద్దే లక్ష్మీనరసమ్మ జెడ్పి బాలికల పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు(268,269,270), టి. నర్సాపురంలో జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(271,272), చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు(273,274,276), చింతలపూడి ప్రభుత్వ హైస్కూల్లో ఒక పోలింగ్ కేంద్రం(275), లింగపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(277, 278), కామవరపుకోట జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(279,280), ద్వారకాతిరుమలలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(281,282), ద్వారకాతిరుమల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం(283), ఉంగుటూరు జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(318,319), ఉంగుటూరు కమ్యూనిటీ హాలులో ఒక పోలింగ్ కేంద్రం(320), భీమడోలు యంపిపి పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(321,323), భీమడోలు గ్రామ పంచాయితీ ఆఫీసులు ఒక పోలింగ్ కేంద్రం(322), పెదవేగి జెడ్పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(324,325), పెదవేగి యంపిపి స్కూల్లో రెండు పోలింగ్ కేంద్రం(326,327), పెదపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజిలో రెండు పోలింగ్ కేంద్రాలు(328,329), పెదపాడు యంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం(330), ఏలూరు గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు(331,332,333,334), ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలు(335,335ఎ,336,336ఎ,) ఏలూరు రూరల్ గుడివాకలంకలో యంపిపి ఎలిమెంటరీ పాఠశాల ఒక పోలింగ్ కేంద్రం(337), ఏలూరు అశోక్ నగర్ లో ఎస్ పి డిబిటి జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(338,339), ఏలూరు సెయింట్ జేవిఆర్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(340,340ఎ), ఏలూరు సెయింట్ జేవిఆర్ ప్రైమరీ స్కూల్ లో మూడు పోలింగ్ కేంద్రాలు(341,341ఎ, 342), ఏలూరు లక్ష్మీవారపుపేట ఎఆర్ డిజికె మున్సిపల్ హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు(343,344,345,346), దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి జెడ్పి హైస్కూల్ లో రెండు పోలింగ్ కేంద్రాలు(347,348), దెందులూరు యంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం(349), నిడమర్రు ఎస్ జిజి కెఆర్ జెడ్పిహెచ్ స్కూల్లో ఒక పోలింగ్ కేంద్రం(పోలింగ్ స్టేషన్ నెం.350) ఏర్పాటు చేశారు.

# వేసవిలో త్రాగునీటి ఇబ్బందు లేకుండా ముందస్తు చర్యలు..

## శివడవలస గ్రామ సర్పంచ్ నారాయణరావు



విజయనగరం.జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్):శివడవలస గ్రామ ప్రజలకు వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు గ్రామ సర్పంచ్ వెంగల నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో ఉన్న త్రాగునీటి ట్యాంకును ఆయన పరిశీలన చేశారు. అనంతరం ట్యాంక్ లోని త్రాగునీటిని క్లోరినేషన్ చేయించారు. అలాగే త్రాగునీటి సమస్య గ్రామానికి వేసవిలో ఎక్కువగా వస్తుందని దృష్టిలో పెట్టుకొని మన బీసీ కాలనీ వెనకాల ఉన్న బోరు ద్వారా మన ట్యాంకుకి నీటిని సప్లై చేయించి ఆ నీటిని పంపవాని గ్రామానికి పంపించే ఏర్పాట్లు అప్పట్లో చేశామని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం మన గ్రామానికి వేసవిలో ఎలాంటి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఇంజనీర్ అసిస్టెంట్ రెడ్డి ప్రసన్నకుమార్, బొద్దాన శేఖర్, తమరాపు గోవిందా, బలరాం తదితరులు ఉన్నారు.

## ఎస్ టి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని " ఏఐఎస్పి- ఎన్ ఎస్ యు ఐ " నాయకులు స్పందనలో వినతి..



ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్):- సత్య సాయి జిల్లా కదిరి పట్టణంలోని ఎస్ టి ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో గతంలో అనేకమార్లు వినతి పత్రం ఇచ్చాము ఇది చివరి వినతి అని పరిష్కరించకుంటే నిరహార దీక్ష చేస్తాం అని నెల కిందట "ఆర్డీవో "కి విచారణ చెయ్యమని "ఎమ్మార్వో-డిటి "కి చెప్పిన పట్టించుకోని అధికారులు ఎందుకు అధికారులకు" ఎస్ టి ఎస్ ఎన్" కళాశాల పై విచారణ చెయ్యాలి అంటే బయపడుతున్నారు.ప్రభుత్వ కళాశాల నిధులు మాయం అయ్యాయి అంటే ఎందుకు అధికారులు స్పందించలేదు.రెండు నెలలు ఉంటే ప్రిన్సిపాల్ ట్రాన్స్ఫర్ అవుతుంది.మళ్ళీ ఏమి చెయ్యలేరు అని అదేపనిగా విచారణ చెయ్యని అధికారులు.ఈ సంధ్బంగా " ఏ ఐ ఎస్ పి " రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ"ఎన్ ఎస్ యు ఐ"నాయకులు గాలివిడు ఉపేంద్ర మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా కదిరి పట్టణంలో ఉన్నటువంటి "ఎస్ టి ఎస్ యన్ "ప్రభుత్వ డిగ్రీ కళాశాల గత ఐదు సంవత్సరాలుగా ఎంత నిధులు వచ్చిన ఏటువంటి మరమత్తులు, అభివృద్ధి పనులు చేయకుండా ప్రిన్సిపాల్ గాలికి వదిలేశారు. ఈ విషయమే గతంలో ముఖద్వారం, నేమ్ బోర్డు, బిల్డింగ్ మెయింటెన్స్, తరగతి గదుల మరమత్తు విషయంలో ప్రిన్సిపల్ కి తెలపగా నిధులు లేవని చెప్పి చెప్పడం జరిగింది. రెండు నెలల కింద కూడా నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని అడిగితే నిధులు లేవని చెప్పారు. కానీ ఇప్పటికీ ఇప్పుడు ఎక్కడ నుండి వచ్చినాయి నిధులు మరియు గత ఐదు సంవత్సరాలుగా ఎంత నిధులు వచ్చినాయని అడిగిన విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు పెడతామని బెదిరించడం జరుగుతున్నది.ప్రతి ఏటా కళాశాల ఆర్ యు ఎస్ ఎ, ఎన్ ఎ సి సి, ఎన్ ఎస్ ఎస్ , ఎం సి సి కళాశాల మెయింటెనెన్స్, ఇతర నిధులు ఎంత వచ్చినాయి, ఎక్కడ ఖర్చు పెట్టారు వాటిపై విచారణ చెయ్యాలి. కళాశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు, "ఎన్ ఎ సి సి" పేరుతో కళాశాలలు ఉన్నటువంటి పాత బెంచీలు మరియు ఇతర వస్తువులను ఏమి చేశారు అనేది విచారణ చేసి వారి పై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము.అంతేకాకుండా కళాశాలకు నిధులు లేవని చెప్పి మొన్నటికి మొన్న 15 ఏసీలు ఎందుకు తెచ్చారు, అవి ఎక్కడ ఉపయోగిస్తున్నారు.అలాగే కళాశాలకు ప్రభుత్వ నిర్ణయించిన రంగులు కాకుండా ఎందుకు సొంతంగా వేరే రంగులు వేయించారు. కళాశాలలో పనిచేసే విద్యార్థులను సొంత పనులకు ఉపయోగించుకోవడం వంటివి ఎలా చేస్తారు అని అడిగే విద్యార్థి నాయకులు కళాశాలలో రానికుండా గట్లు వేసేయండి అని ప్రిన్సిపాల్ ఆదేశాలు జారీ చేశారు.ఈ విషయం పై గతంతో అనేక సార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన వారు స్పందించలేదు. ఇప్పుడున్న కదిరి "ఆర్డీవో"కి ఫిర్యాదు చెయ్యగా వారు కదిరి " ఎమ్మార్వో" మరియు డిప్యూటీ తహసీల్దార్ వెళ్లి విచారణ చెయ్యాలని చెప్పడం జరిగింది. కానీ ఇంత వారు ఎలాంటి విచారణ చెయ్యలేదు. దాని పై మేము " ఎమ్మార్వో" మరియు" డిటీ" ని కలవగా వారు మేము వెళ్ళడం కుదరదు అని అంటున్నారు. ఎందుకు "ఆర్డీవో " విచారణ చెయ్యమన్న "ఎమ్మార్వో -డిఆర్" విచారణ చెయ్యలేదు. కావున ఇప్పటికైనా విచారణ జరిపి 'ఎస్ టి ఎస్ న్ "ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. లేనిపక్షంలో విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలియజేస్తున్నాను...

## కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలి. పుట్టపర్తి గణేష్ సర్కిల్లో ఏఐఎస్ఎఫ్ నిరసన..

ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీని నారా లోకేష్ నిలబెట్టుకోవాలి.

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషం మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్.




ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర "(శుభోదయం న్యూస్):- సత్యసాయి జిల్లా లోని కాలేజీలలో, స్కూల్లో ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషం మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు పీజీ సెట్ ల నిర్వహణ గురించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం విద్యార్థుల్ని మోసం చేయడమే అని అన్నారు. 2021 సంవత్సరం ముందు పీజీ సెట్ ల నిర్వహణ ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ ప్రవేశాలు నిర్వహించే వారని 2021 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా కామన్ పీజీ ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారు. ఇలా ఉమ్మడి పీజీ ప్రవేశాలు నిర్వహించడం వలన 2021 నుండి 2024 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల్లో 30% నుండి 40% అడ్మిషన్స్ లేక యూనివర్సిటీలన్నీ విద్యార్థులు లేక ఖాళీ ప్రదేశాలుగా మారుతున్నాయని అన్నారు. 2024 ఎన్నికల హామీల లో భాగంగా నారా లోకేష్ ఉమ్మడి పీజీ అడ్మిషన్లు రద్దుచేసి ఏ యూనివర్సిటీకి యూనివర్సిటీ ప్రవేశాలు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఆనాడు విద్యార్థులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఇటీవల ఉన్నత విద్యామండలి విడుదల చేసిన వివిధ కోర్సులకు సంబంధించిన ప్రదేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ లో పీజీ సెట్ పాత పద్ధతిలో ఉమ్మడిగానే ఉందని ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ సెట్ నిర్వహించుకోవడానికి అవకాశం లేదని తెలిపారు. గత ప్రభుత్వ విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూ ఉన్నత విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ కూడిన నూతన జాతీయ విద్యా విధానాన్నే కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే విశ్వవిద్యాలయాల్లో ఉమ్మడి పీజీ ప్రవేశం నిర్వహించడం ద్వారా 50% శాతం పైగా డిపార్ట్మెంట్లల్లో అడ్మిషన్స్ లేక ఉన్న సందర్భంలో మళ్ళీ కామన్ పీజీ ప్రవేశం నిర్వహించడం అనేది యూనివర్సిటీలను ప్రైవేట్ పరం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా విశ్వావిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని కామన్ పీజీ సెట్ ను రద్దు చేయాలనీ తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ మూర్తి , జిల్లా సహాయ కార్యదర్శి సాయి గౌతమ్ , జిల్లా నాయకులు పవన్,హరి,వినోద్ , మహేష్ నాయక్ ,నితిన్ ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి.

ఆర్ యస్ యు సత్యసాయి జిల్లా అధ్యక్షులు సగినాల చరణ్..



ఉమ్మడి,అంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్ ):-సత్య సాయి జిల్లా కదిరి పట్టణంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంవత్సరానికి ఐదు నెలల ముందుగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్ యస్ యు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సగినాల చరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కదిరి లో విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతులు లేకపోయినా రాష్ట్రంలో కార్పోరేట్ విద్యాసంస్థలు తమకు ఇష్టమొచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభాలకు గురి చేస్తూ ముందస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారనిఆరోపించారు.విద్యాశాఖాదికారులు ఏమీ తెలియనట్లు వ్యవహారించడాన్ని చూస్తూంటే వాటికి కొమ్ము కాస్తున్నట్లు అర్థమవుతోంది అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని "ఆర్ ఎస్ యు" నాయకులు డిమాండ్ చేశారు లేకుంటే జిల్లా మొత్తం ఉద్యమాలు చేపడతామని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సగినాల చరణ్ కదిరి మండలం నాయకులు సందీప్ హేమంత్ హరీష్ విష్ణు రేవంత్ భాష పాల్గొన్నారు.

## తలుపుల మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాతిగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ పైరోజా బేగం...





ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్) :-సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తలుపుల మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ పైరోజా బేగం.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని రికార్డులను పరిశీలించి, లేబర్ రూమ్, ఫార్మసీ రూమ్, మేల్ వార్డు మరియు ఫిమేల్ వార్డ్ లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.అంతే కాక సిబ్బందికి "డిఎంహెచ్వో" విలువైన సలహాలను సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి మేడం మరియు డిప్యూటీ "డీఎంహెచ్వో" డాక్టర్ నాగేంద్ర నాయక్, హాస్పిటల్ డాక్టర్స్, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి విరాళాలు ఇచ్చిన షంషూర్ బ్రదర్స్



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి తన వంతు సహాయంగా షంషూర్ బ్రదర్స్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతులకి 25000 ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారావ శ్రీనివాసులు, జిల్లా టిడిపి కార్యవర్గ సభ్యులు సయ్యద్ అమీర్ బాబు, పట్టణ మైనార్టీ అధ్యక్షులు కావేరి రసూల్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్- ఏ- ఖురాన్- పూర్తి చేసుకున్న విద్యార్థికి ఘన సన్మానం..



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణ మదరసా ఎ- మిఫ్తాఉల్ ఉలూమ్- కార్యనిర్వాహకులు మౌలానా హిధాయతుల్లా గారి శిష్యుడు గురుజెపల్లి గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ ఫరూక్ హఫీజ్ ఎ ఖురాన్ పూర్తి చేసుకున్న సందర్భంగా దువా అనంతరం జామియా మజీద్ లో ముస్లిం యూత్ సొసైటీ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది...ఈ కార్యక్రమంలోయర్రగొండపాలెం ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులు, నిర్వహణ మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు అప్పగించాలి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్




కనిగిరి రిపోర్టర్ - జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వం అప్కాస్ రద్దు పరుస్తూ మున్సిపల్ శాఖనే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల బాధ్యత ఉంటుందని స్పష్టంగా ప్రభుత్వం ప్రకటించాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సయ్యద్ యాసిన్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా మునిసిపల్ నాయకుడు నాసర్ వలి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు పరుస్తూ మున్సిపల్ శాఖనే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ కార్మికుల బాధ్యత ఉంటుందని చెప్పినప్పటికీ స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో అయితే వీటిని ప్రవేట్ వ్యక్తులకు అంటే బడా కంపెనీలకు వారి ఏజెన్సీలకు అప్పజెబుదామనే మంత్రి వర్గ సభ్యుల అభిప్రాయాలు పత్రికల్లో ప్రకటించడం పై ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నదన్నారు. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 10 వరకు జరగనున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి పోరాటాలు చేయడానికి కార్మికుల సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అవుట్సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచివ్వాన్నారు. పట్టణ జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచి ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మునిసిపల్ కమీషనర్ డానియల్ జోసేఫ్ కు అందచేశారు. ఈ కార్యాక్రమంలో ఎఐటియుసి నాయకులు ఖాసింవలి, చియాద్రి, అశోక్, ఆలూరి కోటయ్య, గంగవరపు కిరణ్, చింతగుంట్ల శేఖర్, శేషయ్య, సామేలు, మస్తాన్, మధు, ఐజక్, రత్తయ్య, సయ్యద్ తాజుద్దీన్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడి వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్లో పనిచేస్తున్న అంగనవాడి వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ రేపు రాబోయే శాసనసభ సమావేశాల్లో తీర్మానం చేయాలని స్థానిక ఎమ్మెల్యేల ను కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం 17వ తేదీ ప్రకాశం జిల్లా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 45 రోజులు అంగన్వాడి వర్కర్స్ చేసిన సమ్మె కాలములో వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చి విస్మరించి నందున గత ప్రభుత్వాన్ని గద్దె దించినటువంటి విషయాన్ని పరిగణ లోనికి తీసుకొని, అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీని గుర్తు చేసుకుని కచ్చితంగా అంగన్వాడి వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అందుకు ఎమ్మెల్యేలందరూ సహకరించాలని ఆయన తెలిపారు. అంతే కాక అంగన్వాడి సెంటర్లకు ఉన్నటువంటి అన్ని బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ను ఐదు లక్షలకు పెంచాలని, సర్వీసులో ఉండి చనిపోయినటువంటి అంగన్వాడి వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని తదితర డిమాండ్స్ తో ఈ వినతి పత్రం సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ మరియు ఏఐటియుసి నాయకులు ఎస్కే కాసిం పీరా,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ కనిగిరి ప్రాంత కన్వీనర్ వై శైలజ, సీనియర్ నాయకులు కే .కుమారి గారు, డి .దీపిక ,కే .పద్మ ఎస్.కె జులేఖ ,ఆర్. దుర్గా సి. హెచ్ స్వాతి, కే .దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు చంద్రబాబు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల కనీస వేతనం 26,000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో అంగన్వాడీల వేతనాలు పెంపుదలకు నిధులు ఇవ్వాలని, అంగన్వాడీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ దోర్నాల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేయాలని, ముఖ్యమంత్రి గతంలో అంగన్వాడీ సమ్మె సందర్భంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి తెలియజేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రర్ గా మార్చాలని వారు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. యాప్స్ అన్ని ఒక యాప్ గా మార్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు వై సుబ్బమ్మ, ఎస్కే ముంతాజ్, వెంకటరత్నం, వెంకటలక్ష్మి,కాశిశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల వారి పల్లి హైస్కూల్ అదనపు తరగతులు మరియుహాస్టల్ నిర్మాణం పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర





కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి మండలం కంచర్లవారిపల్లి హైస్కూల్ అదనపు తరగతి గదులు, నిర్మాణం జరుగుతున్న తీరును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పధకంను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు.విద్యార్థులను భోజనం గురుంచి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటి కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలోఉ ధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో రక్తదానం..ముస్లిం యూత్ సొసైటీ...



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణ ఇందిరానగర్ దివ్యాంగురాలైన వరగాని. ఉషశ్రీ అనే మహిళకు రక్తహీనత కారణంగా పట్టణ రవీంద్రఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం పడగా వారి బంధువులు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ గారిని సంప్రదించడం జరిగింది. వెంటనే స్పందించిన ఇస్మాయిల్ షేక్ మహమ్మద్ ఖాసిం పీరా అనే ప్రైవేటు ఉద్యోగి చేత ఓ పాజిటివ్ బ్లడ్ మొత్తం దానం చేయించి ప్రాణదానం చేయించారు.వాట్సాప్ లో పెట్టిన మెసేజ్ చూసి వెంటనే స్పందించి రక్తదానం చేసిన మహమ్మద్ ఖాసిం పీరాను డాక్టర్ షేక్ ఇస్మాయిల్ శాలవాతో సత్కరించి మెమొంటో బహుకరించారు..ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్నే రవీంద్ర డాక్టర్ షేక్ ఇస్మాయిల్, పాత్రికేయులు వరగాని ప్రకాష్ ,షేర్ చోటు షేక్ షరీఫ్, సయ్యద్ ఇస్మాయిల్ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.



# మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలం కాలినడకన వెళ్లే భక్తులకు ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం కాలినడకన వెళ్లే శివ భక్తులకు ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆసరాగా నిలబడనుంది. నల్లమల అడవిలో కాలిబాటన వెళ్లి శివపార్వతులను దర్శించుకునే భక్తులకు అవసరమైన వైద్య సహాయం అందించనున్నట్లు ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి అన్నారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో లీ ఫార్మా లిమిటెడ్, ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో.. జ్వరం, కాళ్లనొప్పులు తగ్గడానికి ట్యాబ్లెట్స్, తొడల రాపిడి పౌడర్, అలర్జీకి మందుల తోపాటు ఆయింట్మెంట్, వాంతులు, గుండెనొప్పి మందులు, నీరసం తగ్గడానికి సెలైన్ , గ్యాస్ట్రిక్ సంబంధిత యాంటాసిడ్స్, అలాగే గాయాలు మానడానికి ఆయింట్మెంట్ , యాంటిబయోటిక్ , దగ్గు, జలుబు, ఆస్మా మరియు ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉచితంగా మందులను అందించనుంది. ఈ మందులను ఇస్కాన్ సంస్థ ద్వారా భక్తులకు అందించనుంది. ఇందుకోసం ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ పలు ఫార్మా కంపెనీలను సంప్రదించి దాదాపు 10 రోజులపాటు నడకదారిన వెళ్ళు భక్తులకు సరిపడా మందులను సిద్ధం చేసింది. అంతేగాకుండా వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని దారిపొడవునా భక్తులకు నీళ్లు, మజ్జిగ కూడా అందించనున్నట్లు డాక్టర్ ఏలూరి తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఎంపిక చేసిన ప్రదేశాలలో భక్తుల కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాలిబాటన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వాలంటీర్లు కూడా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాగా ఉచిత మందుల పంపిణి సేవలో పాల్గొనే వారు తమ వివరాలు పెద్ద దోర్నాలలోని ఇస్కాన్ సంస్థ వద్ద నమోదు చేయించుకోవాలని అన్నారు. ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సంస్థ గత కొన్నేళ్లుగా ప్రజలకు పలు విధాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా కరోనా సమయంలో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్య సహాయం అందించడం జరిగిందని ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.

# పేద కుటుంబానికి సహాయం....





మార్కాపురం, శుభోదయం న్యూస్ : మార్కాపురం పట్టణంలో రాజ్యలక్ష్మి కాలనీకి చెందిన షేక్ మౌలానికి ఒక నెలకి సరిపడే సరుకులను "నీడ్ ఎన్ డీడ్ అనే ఒక స్వచ్ఛంద సంస్థ వారు అందజేశారు".పేద కుటుంబానికి చెందిన షేక్ మౌలాని కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేది.ఇటీవల ఓ ప్రమాదంలో ఆమె గాయపడి నడవలేని స్థితిలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్ట్ ఆమె కి వారి నివాసంలో సరుకులను అందజేశారు.రాజేష్ కుమార్, వెల్లంపల్లి సుబ్బారావు, దుర్గ ప్రసాద్, మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు వైస్ చైర్మన్ నల్లబోతుల శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రటరీ దేవలూటి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలం కాశయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఆమె త్వరగా కోలుకోవాలని శంకర్ ఆకాంక్షించారు.

# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలపంపిణీ



యాడికి ఫిబ్రవరి 17 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ )మండల పరిధి లోని కోన ఉప్పలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ. నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులలో 11 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందచేశారు.ఈ కార్య క్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే . సీ.పెద్దన్న, తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్



ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర "(శుభోదయం న్యూస్ ): ఈరోజు చిలమత్తూరు మండలంలోని కోడికొండ చెక్పోస్ట్ నందు సిపిఐ ఆధ్వర్యంలో పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ దరఖాస్తు ఫారం నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వేమయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చిన ఒక సెంటు మరియు ఒకటిన్నర సెంటు స్థలాలకు అదనంగా ఇప్పుడు చెప్పిన విధంగా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సిపిఐ చిలమత్తూరు మండల కార్యదర్శి బాలచంద్ర, సహాయ కార్యదర్శి నాగిరెడ్డి, లేపాక్షి మండల సహాయ కార్యదర్శి గౌతమ్, ఏఐటీయూసీ నాయకులు సురేష్, శివ, దేవరాజు, గణేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు తక్షణమే చేపట్టాలి జిల్లా కలెక్టర్ ను కోరిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరిప్ప..



ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర "(శుభోదయం న్యూస్) : సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరప్ప మరియు పలువురు సిపిఐ కార్యకర్తలతో కలిసి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు వినతి పత్రం అందజేశారు. సత్యసాయి జిల్లాలోని జిల్లా రైతులు కూలీలు వ్యవసాయ కార్మికులు జిల్లాలో ఉపాధి పని లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకైన కేరళ బెంగళూర్ ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని వ్యవసాయ కార్మికులకు తక్షణమే ఉపాధి పనులు ప్రారంభించి రోజు వారి కూలీ రేట్లు 700 రూపాయలు పెంచి ఇవ్వాలని అలాగే జాబ్ కార్డు మీద 200 రోజులు పని కనిపించాలని మెడికల్ కిట్స్ పనిముట్లు టెంట్లు ఏర్పాటు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ త్రాగునీటి సౌకర్యం కల్పించాలి ఉపాధి హామీలు అవినీతి అక్రమాలకు చోటు లేకుండా చూడాలి అలాగే వలసలు పోయిన కూలీలకు జాబ్ కార్డులు మంజూరు చేసి ఇకపై వలసలు పోకుండా ఇక్కడే పనులు కల్పించాలని అలాగే ఉపాధి హామీ పనులలో రెండు ఫోటోలు విధానం తొలగించాలి తక్షణమే పనులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం తరపున కలెక్టర్ కి వినతి పత్రం అందజేశామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి రమణ, జిల్లా కౌన్స్ కొండయ్య, సీపీఐ పట్టణ సహాయ కార్య దర్శి కుటాగుల మనోహర్,బాబు, సెంకర నాయక్, నాగప్ప, నాగరాజు,భాగ్యమ్మ,హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం శ్రీ రమానందన్



లేపాక్షి, మండల రిపోర్టర్ సర్వ అమరేష్ (శుభోదయం న్యూస్ ): లేపాక్షి మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో 25-02-2025 నుండి 01-03-2025 వరకు జరిగే మహా శివరాత్రికళ్యాణ, రుద్ర, చండియగ, బ్రహ్మరథోత్సవ కార్యక్రమం ఆహ్వాన పత్రికను జిల్లా ఎస్పీ గౌ,,శ్రీమతి వి . రత్న (ఐపీఎస్ ) గారిని కలిసి పూజా కార్యక్రమాలకు ఆహ్వానించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా పటిష్ట బందోబస్తు కల్పించవలసిందిగా కోరుతున్న లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం శ్రీ రమానందన్..

# మంగపేట మండలం లో ఘనంగా తెలంగాణ బాపు కేసిఆర్ జన్మదిన వేడుకలు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు, గౌరవ శ్రీ కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి,అనంతరం , మొక్కలు నాటిన కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పి ఏ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,, సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, చిలకమర్రి



లక్ష్మయ్య, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు, శంకర్,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పూజారి శ్రీనివాస్ , జిల్లా మహిళ నాయకురాలు, కొమరం ధనలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షులు, రావుల రమణ, ఎగ్గడి అర్జున్, బాలకృష్ణ, రాంబాబు, సాంబులు, ఉడుగుల శ్రీనివాస్, పుల్లారావు, పాండ శ్రీను, పి ఎ సి ఎస్ డైరెక్టర్లు అచ్చ సత్యనారాయణ, పార్టీ నాయకులు, చక్రధర్, కోరం నర్సింహాలు, నిమ్మగడ్డ ప్రవీణ్ , పూసల నర్సింహారావు, దిగొండ బాబు, నరేందర్,కర్రీ శ్రీను, హుసేన్,మూగల రమేష్, సాంబయ్య, చందర్ రావు,పిల్లలమర్రి వేణు, ముప్పారాపు సందీప్ ,సోషల్ మీడియా వారియర్స్, గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, కర్రీ రాంమోహన్, మూగల రాము, మునిగాల నరేష్, గణేష్, గంధం కిషోర్ ,వివిధ హెూదలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాలుగోన్నారు,

# కన్నాయి గూడెం మండలం లో ఘనంగా బిఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులు మర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని పార్టీ నాయకులతో కలిసి తుపాకులగూడెం (సమ్మక్క సారక్క బ్యారేజ్) దగ్గర కేక్ కట్ చేయడం జరిగింది బి ఆర్ ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య బి ఆర్ ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్బంగా తుపాకులగూడెం (సమ్మక్క సారక్క బ్యారేజ్)దగ్గర కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల ఉపఅధ్యక్షులు చిలుముల రాంబాబు మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆలం ప్రభాకర్ సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య కావిరి చిన్నికృష్ణ పూజారి కిషోర్ బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు దుర్గం రాజు కుమార్ సింగారం గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం నరేందర్ మాజీ గ్రామ అధ్యక్షులు ఆకుల నారాయణ మాజీ సర్పంచ్ ఆలం వెంకన్న మండలంజు శ్రీనివాస్ మండప బుమయ్య ఆలం సాగర్ సాలం సురేష్ డిపాక రమేష్ లక్ష్మిపూర్ గ్రామ అధ్యక్షులు నమని తిరుపతి ఎస్.కె జవిత్ రాంమోజున్ సాయి బొమ్మరాజు రాజు శ్రీను ప్రశాంత్ వాలుసా రమేష్ జంగా రవి మండల యూత్ నాయకులు దుర్గం రాజేష్ కావిరి నర్సింహారావు జాడి రాజాబాబు జనగాం రవీందర్ కుమ్మరి నాగార్జున్ సునారికాని విజయ్ కుమార్ జనగాం సత్యం వెంకటేష్ పులుసా గణేష్ కేశ్వవరావు కార్తీకిరణ్ ఆలం రాజు చిలుముల పోసన్న పోసాలు దుర్గం వెంకటేష్ తడాకాల జగన్ మఠం వెంకటేష్ మాజీ సర్పంచ్ లలిత-శ్రీనివాస్ టి. రామారావు సుమన్ శ్రీరాముల వెంకన్న పాలకుర్తి వెంకన్న లచ్చన్న వాసంపల్లి లక్ష్మినారాయణ సురేష్ రాకేష్ కన్నాయిగూడెం సోషల్ మీడియా కావిరి అంజన్ రావు నేత కార్యకర్తలు,యూత్ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.....

# కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన చికెన్ షాప్ యాజమాని షేక్ అమీర్



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన జానీ చికెన్ షాప్ యాజమాని షేక్ అమీర్ తెలంగాణ ప్రదాత, మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్బంగా ఎటునాగారం సామాజిక హాస్పిటల్ వెళ్లి రక్త దానం చేసి, పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు..అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడి ప్రత్యేక తెలంగాణను సాధించి, తెలంగాణ అభివృద్ధి కోసం తన అనుక్షణం శ్రమించి బంగారు తెలంగాణగా రూపు దిద్దిన గొప్ప వ్యక్తి ఆయన, తెలంగాణ రైతు కన్నీళ్లను తొలగించి ,కష్టాలను ప్రారదోలి రైతు కళ్ళలో సంతోషాన్ని , రైతుల ఇళ్లలో సౌభాగ్యాన్ని నింపిన వ్యక్తి కెసిఆర్ ,తెలంగాణ సమాజం మొత్తం తన కుటుంబమని ఏ ఒక్కరికి కష్టం రాకుండా ప్రతి ఒక్కరిని వారు ప్రవేశపెట్టిన ఏదో ఒక పథకం ద్వారా ఆదుకుంటూ అభివృద్ధి చేసుకుంటూ ఈనాడు ఈ తెలంగాణను దేశంలోనే గొప్ప స్థాయిలో నిలపడానికి ముఖ్య కారణమైన వ్యక్తి కెసిఆర్ వారి జన్మదిన నేను రక్తదానం మరియు పేషెంట్లకు పనులు పంచడం నాకు సంతోషంగా అనిపించింది అని ఆయన అన్నారు

# మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షాలు అందరిపై సంపూర్ణంగా ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



శుభోదయం న్యూస్ : ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... శ్రీ మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, అమురం గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# శంకర్పల్లి మండల మాల మహానాడు కమిటీ ఎన్నిక.



భారత రాజ్యాంగ (శుభోదయం న్యూస్ ):నిర్మాత,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ,మాలల అభ్యున్నతి కొరకై నిరంతరం కృషి చేస్తూ,సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేయుటకై,సోమవారం రోజు శంకర్పల్లి మండల మాల మహానాడు కమిటీని అందరి సమక్షంలో,అందరి ఆమోదంతో ఏర్పాటు చేయడం జరిగింది.కమిటీ వివరాలు అధ్యక్షులు మల్లెపూల శంకరయ్య కచ్చిరెడ్డిగూడెం, ఉపాధ్యక్షులుమాదోల్ల మల్లికార్జున్ చందిప్ప, అధ్యక్షులు నీరటి వెంకటేష్ టంగుటూరు, ప్రధాన కార్యదర్శి బేగరి నర్సింలు బుల్కాపూర్, కోశాధికారి రమేష్ చిన్నన్న గూడెం, కార్య నిర్వాహక సభ్యులు నక్క సతీష్ కొజ్జాగూడ,మర్రివాగు రాములు కొండకల్, వెంకటరాజు కొండకల్, మాల మానేయ్య అంతప్పగూడ,మధు గణేష్ నగర్,కోడి విష్ణు టంగుటూరు,బేగరి జంగయ్య జన్వాడ,బేగరి కుమార్ సింగపూర్,మాల మహేష్ మోకిలా,నామాల బుజ్జయ్య భయాన్నగూడ, కొత్తపల్లి మహేష్ బాబు మాసాని గూడ, జైపాల్ అలంకన్గుడ,సాయికుమార్ గోపులారం,లక్ష్మణ్ పరవేద,నరేందర్, శీను,గాజుల గూడ,బేగరి ఆకాష్,మాల ప్రకాష్,కొత్తపల్లి,జగదీష్ చిన్న శంకర్పల్లి,శేఖర్ చందిప్ప.ప్రచార కార్యదర్శులు మాల మాణిక్యం బుల్కాపూర్, నక్క నవీన్ కుమార్ కొజ్జాగూడ, రవి పర్వేద, గుట్ట మహేందర్ అమ్దిపురం శ్రీకాంత్ బుల్కాపూర్,కోడి కిరణ్ శంకర్పల్లి. ముఖ్య సలహాదారులు మాల బాలయ్య, మాల నర్సింహులు, బండారి బాలకిషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఎస్సీ ఉప కులాల వర్గీకరణ 2011జనాభా ఆధారంగా చేయడం అశాస్త్రియమైనదని, అందులో మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించడం అన్యాయమైనదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో పునరాలోచన చేయాలని,లేని పక్షంలో రాబోయే రోజుల్లో మాలల సత్తా ఏమిటో చూపిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మాల వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామానికి చెందిన గుండెపురి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, వారి దశదినకర్మ కి సమాచారం తెలిసిన వెంటనే వారి యొక్క కుటుంబ సభ్యులకి,ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ యువత,గ్రామ పెద్దలు ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



సంగెం (శుభోదయం న్యూస్ ):సంగెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి కేసీఆర్ కి సంగెం మండల ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి జక్క మల్లయ్య,జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత కొలిపాక వెంకటస్వామిని ఓటుతో గెలిపించండి



వరంగల్ జిల్లా, (శుభోదయం న్యూస్):తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ కేంద్రం లో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే అధ్యక్షతన సమావేశం జరిగినది. ముఖ్య అతిథులగా బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం (యం ఎల్ సీ ) బరిలో ఉన్న (టీ ఎస్ సి పి ఎస్ ఇ యు) అభ్యర్థి డా. కొలిపాక వెంకటస్వామి గారికి జరుగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఈ సందర్బంగా విజ్ఞప్తి చేస్తూ దేశానికి స్వతంత్ర%శీ% వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో వెనుకబడి వున్నారని అనేక సంవత్సరాలనుండి ఈ యొక్క వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేయలేక పోయారని ప్రస్తుతం రాష్ట్రం లో బడుగు బలహీన వర్గాల హక్కులు సాదించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియ శిలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులుగా రావాల్సిన అవసరం ఉందని భావిస్తూ అందులో భాగంగానే డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ప్రభుత్వ డాక్టర్ అయివుండి తాను ఉద్యోగరీత్యా యం బీ బీ ఎస్ విద్యార్థులకు విద్య ను బోదిస్తూ అలాగే అనేక సామజికంగా సేవా కార్యక్రమాలు చేస్తూ డాక్టర్ గా నిరుపేదలకు ఉచిత వైద్యం సహాయం అందిస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా జరిపిన అనేక ఉద్యమలలో పాల్గొంటు తన బాధ్యత గా కృషి చేయడం జరుగుతుంది, అలాంటి వ్యక్తి అయినటువంటి వీరు తన ప్రభుత్వ ఉద్యోగం కు రాజీనామా చేసి ఈ సమాజానికి సేవా చేయాలనీ గొప్ప సంకల్పం తో వచ్చారు,బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన వారు కాబట్టి వారికి తప్పనిసరిగా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అన్నీ వర్గాల వారిని కోరారు.ఈ సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు ఎదులాపురం బ్రాహ్మచారి, రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుగ్గి గోపాల్ రజక, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్ రజక,ఉపాధ్యక్షులు బొమ్మకంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి
## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో
## కాంగ్రెస్ పార్టీదే విజయం: రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): గోదావరిఖని కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్ లో రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా గౌరవ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ. దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ ఈ నెల 27న జరగనున్న కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత



వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ , వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## : కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా
## బిఆర్ఎస్ నాయకులు కిరణ్ జి అడ్వకేట్ వినూత్న కార్యక్రమం





రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) బిఆర్ఎస్ నాయకులు నాముతాబాద్ కిరణ్ జీ అడ్వకేట్ కూతురు క్రీతిక ను శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో చేర్పించడంతో పాటుగా పిల్లలందరికీ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడి రామకృష్ణ,కొర్రి ఓదెలు పాల్గొన్నారు.

## కేసీఆర్ గారి జన్మదినం వేళ
## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినూత్న సేవ
## వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ గారు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదినం సందర్భంగా వినూత్నంగా సేవ కార్యక్రమాలు చేపట్టి వండర్ బుక్ వరల్డ్ రికార్డు సోంతం చేసుకున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కేసీఆర్ గారి 71 వ జన్మదినం సందర్భంగా మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో 71 మందితో రక్తదాన శిబిరం చేపట్టారు. అధే విధంగా 71 మెక్కలు పంపిణీ చేసీ 71 మందికి సింగరేణి రిటైడ్ కార్మికులను సత్కారించాగా వండర్ బుక్ రికార్డు చోటు సాధించినట్లు ప్రకటించారు. ఈ రికార్డు ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు వండర్ బుక్ ఆఫ్ రికార్డు కో ఆర్డినేటర్ నుండి అందుకున్నారు.

## మొండి బకాయిల వసూలుకు రామగుండం
## నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం స్పెషల్ డ్రైవ్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) ప్రత్యేకాధికారి , కమిషనర్ ఆదేశాల మేరకు మొండి బకాయల వసూలుకు రామగుండం నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం స్పెషల్ డ్రైవ్ చేపట్టింది . ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా వంద శాతం పన్ను వసూళ్లు లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అన్ని సానిటేషన్ వాహనాలకు మైక్ లు బిగించి వాడ వాడ లా అనౌన్స్ మెంట్ చేస్తున్నారు. ఇప్పటికే బకాయదారులకు రెడ్ నోటీసులు జారీ చేశారు . టాప్ టెన్ బకాయదారులకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేయగా ఏళ్ల తరబడి మొండిగా వున్న బకాయలు కొంత మేరకు వసూళ్లు కాగా మరి కొందరు చెల్లించేందుకు సిద్దమయ్యారు. పన్ను వసూళ్ల పురోగతిని కమిషనర్ నిత్యం సమీక్షిస్తున్నారు . రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, రెవెన్యూ అధికారి ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వార్డు అధికారులను , సహాయక సిబ్బందిని చైతన్య పరుస్తూ బకాయదారుల జాబితాలో ముందు వరసలో ఉన్న వారి వద్దకు స్వయంగా వెళ్ళి కలుస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి వార్డు అధికారి తన విధి నిర్వహణలో భాగంగా తమకు కేటాయించిన డివిజన్ లో ఉన్న పది మంది భారీ బకాయదారులను సంప్రదిస్తూ పన్ను చెల్లించేలా ప్రోత్సహించాలని కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. వార్డు అధికారులకు రోజు వారీ లక్ష్యం విధించారు. డిజిటల్ ప్లాట్ ఫామ్ లో ఆస్తి పన్నుచెల్లించే సౌలభ్యం పై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆన్ లైన్ లో ఆస్తి పన్ను వసూళ్లుకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న హ్యాండ్ హెల్డ్ యంత్రాలకు తోడుగా మరో 15 ఆధునిక యంత్రాలను కొత్తగా తెప్పిస్తున్నారు. బిల్ కలెక్టర్ వద్ద , ప్రభుత్వ మీ సేవా కేంద్రాల్లో, డిజిటల్ పద్దతిలో , నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్ లో పన్ను మొత్తం చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ జె . అరుణ శ్రీ కోరారు.

## ఓబీ కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా వేతనాలు అమలు చేయాలి




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) వేతనాలు పెంచాలని రెండు రోజులుగా జరుగుతున్న పి.సి.పటేల్ కంపెనీ ఓ.సి.పి.5 కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు సీఐటీయూ మద్దతు తెలుపడం జరిగింది. ఈరోజు ఓ.సి.పి.5 లో సమ్మెలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులను జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి కలిసి మాట్లాడుతూ రెండు రోజులుగా కార్మికులు తమకు వేతనాలు పెంచాలని అనేకసార్లు కోరినప్పటికీ యాజమాన్యం వినిపించుకోని పక్షంలో సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. వీరితో పాటు రామగుండం రీజియన్ లో ఉన్న అన్ని ఓ.బి. ల కాంట్రాక్ట్ కార్మికులు కూడా వేతనాలు పెంచాలని సమ్మెకు దిగాలని అన్నారు. వీరందరి సమస్య కూడా వేతనాలు పెంచాలని అన్నారు. సింగరేణికి లాభాలు రావడంలో కీలక పాత్ర కాంట్రాక్ట్ కార్మికులదే అన్నారు. ఉత్పత్తిలో, లాభాల్లో భాగస్వామ్యం %ా

## : కెసిఆర్ జన్మదినం తెలంగాణ ప్రజలకు పండగ రోజు
## ప్రపంచ చరిత్రలోనే అరుదైన మహానాయకుడు తొలి సిఎం కేసీఆర్
### రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్): మూడు తరాలు కొట్లాడినా నెరవేరని ఆకాంక్ష. మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష. ఆరు దశాబ్దాలుగా తీరని ఆకాంక్షను తన ప్రాణాలు ఫణంగా పెట్టి స్వరాష్టాన్ని సాధించారు కేసీఆర్ గారు. సాధించిన తెలంగాణను పదేళ్ల పాటు అనితర సాధ్యంగా పాలించారని ప్రపంచ చరిత్ర అరుదైన మహనాయకులు కేసీఆర్ గారిని వారి జన్మదినం తెలంగాణ ప్రజలకు పండగ రోజని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు అన్నారు. తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ గారి 71వ జన్మదినం సందర్భంగా రామగుండం నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. రామగుండం మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో లో 71 మంది రక్తదానం చేశారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మెక్కలను పంపిణీ చేశారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సత్కారం చేశారు. ఈశ్వర కృప ఆశ్రమంలో వృద్దులకు అన్నదానం



చేశారు. స్దానిక 37 వ డివిజన్ లో అంగన్ వాడి సెంటర్ కు కూలర్అందించారు. జయదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ. కోట్ల గొంతుకలను ఏకంజేసిసబ్బండ వర్గాలను జట్టుకట్టి దాస్య శృంఖలాలు తెంపి విజయ బావుటా ఎగరవేసారని ఆరవై ఎళ్ల అకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. 10 ఎళ్ల కేసీఆర్ గారి పాలన లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.తెలంగాణలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ దని, అన్నివర్గాల ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్మరణీయంగా ఉన్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని చావుకు ఎదురెళ్లి పోరాటం చేసిన యోధుడు కేసీఆర్ అన్నారు. రైతుబంధు, తెలంగాణ బాపు కేసీఆర్ గారు నిండు నూరేళ్ళు ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిలాలన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మూల విజయ రెడ్డి, బాదె అంజలి, పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, పి.టి స్వామి, గోపు అయిలయ్య యాదవ్, కుమ్మరి శ్రీనివాస్, నడిపెల్లి మురళీధర్ రావు, అచ్చే వేణు, చల్లా రవీందర్ రెడ్డి, మెతుకు దేవరాజ్, సట్టు శ్రీనివాస్, రాకం వేణు, దొమ్మేటి వాసు, ఇరుగురాళ్ల శ్రావన్, బండారి ప్రవీన్, కొడి రామకృష్ణ బచ్చాల రాములు, వడ్లకొండ మహేందర్, ఆవునూరి వెంకటేష్, చింటూ, యాసర్ల తిమ్మోతి, ఆతరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా, పారిశుద్ధ్య, వీధి దీపాల నిర్వహణను పరిశీలించిన....
### రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : స్వచ్ఛమైన రక్షిత మంనీటిని సరఫరా చేయడానికై బ్లీచింగ్ , క్లోరినేషన్ ప్రక్రియ నిరంతరం చేపడుతుండడంతో పాటు నియమిత కాల వ్యవధిలో ఉపరితల జలాశయాలను శుభ్ర పరచాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. సోమవారం రామగుండం నగర పాలక సంస్థ వివిధ డివిజన్ లను సందర్శించి నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ , వీధి దీపాల నిర్వహణ , పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు హెలిపాడ్ ట్యాంక్ , కృష్ణా నగర్ , మల్కాపూర్ , జంఘాల పల్లి , న్యూ పోరట్ పల్లి ప్రాంతాలలో పర్యటించారు. మురుగు నీటి కాలువలను , సి ఎస్ ఆర్ నిధులతో నిర్మిస్తున్న సి సి రోడ్డు పనులను పరిశీలించారు . స్థానికులు వీధి దీపాల సమస్యలను దృష్టికి తీసుకురాగా వెలగని వీధి దీపాలను యుద్ద ప్రాతిపదికన మరమ్మత్తు చేయించి అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ముప్పది తొమ్మిదవ డివిజన్ ప్రగతి నగర్ సందర్శించారు. పైప్ లైన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్న%శీ%దున



ఇంధనం ఆదా చేయడానికి , నీటి వృధా ను అరికట్టడానికి పవర్ బోర్ స్థానంలో చేతి పంపు అమర్చాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఇ ఇ రామన్ , ఎ ఇ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కే.సీ.ఆర్, బాజిరెడ్డి జన్మదిన వేడుకలు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని గాంధిచౌక్ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకొని కే.సీ.ఆర్ గారికి, బాన్సువాడ మాజీ ఎంఎల్ఏ బాజిరెడ్డి గోవర్దన్ గారికి ఉమ్మడి జిల్లా,మరియు నియోజకవర్గ ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారుఅనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారుముఖ్య నాయకులు కొర్రి శివ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కేసీఆర్ గారు, బాజిరెడ్డి గోవర్ధన్ గారు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.మళ్ళీ ముఖ్యమంత్రిగా కే.సీ.ఆర్ గారే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని,కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ సత్తా చాటుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస్ పార్టీ నాయకులు, శివకుమార్ యాదవ్, డాక్టర్ బాలకృష్ణ, ప్రశాంత్ యాదవ్, పాకల ప్రకాష్, పిడుగు బస్వంత్, రాంసాని రాజు, గోసం రోహిత్, గైని సాయిలు,పార్టీ కార్యకర్తలు, కేసీఆర్ గారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం 20 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం 20వ డివిజన్ తాజా మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలొ తబితా ఆశ్రమంలొ తెలంగాణ రథసారథి గౌరవ కేసిఆర్ గారి జన్మదినోత్సవం అన్నదానం కార్యక్రమంతొ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు " జనం మెచ్చిన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సాకారం కోసం



అలుపెరుగనిపోరాటం చేసిన ఉద్యమకారుడు, తెలంగాణ రథసారథి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు నాయకత్వంలొ పని చేయడం గర్వంగా ఉందని, తెలంగాణలొ అన్ని రంగాలలొ అభివృద్ధిని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని సమాంతరంగా తన పాలనలొ అందించిన ప్రజా పరిపాలకుడు, అపర భగీరథుడు కేసీఆర్ అని " అన్నారు. ఆ కార్యక్రమంలొ బి ఆర్ ఎస్ నాయకులు ఎస్ కె బాబూమియా, ఉప్పరి లక్ష్మన్ ముదిరాజ్, కె.కె.స్వామి, ఎస్ కె ఇర్ఫాన్ మరియు కె కోమల తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతకు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు
### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు
### శుభాకాంక్షలు తెలిపిన ఆసరా మెడికల్ పరికరాల సంస్థ సభ్యులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్): కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్న, కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కు, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నేతలు ముందస్తుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నదీమ్, ఇలియాజ్ బాగ్ లు మాట్లాడుతూ... ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో ఆసరా మెడికల్ పరికరాల సంస్థను, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, మక్కల నర్సింగ్ రావు లతో కలిసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని జన్వాడలోని ప్రభుత్వ పాఠశాలలో ఇవాళ ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఉచిత ల్యాబ్ పరీక్షలు మరియు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నికిత, ఆశ, సంధ్య, జ్యోతి, చంద్రిక, నందిని, అనురాగ్, హిమాన్షి తదితరులు పాల్గొన్నారు. వారి సేవల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కాట్న మల్లేష్ మాట్లాడుతూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ నిర్వాహకులుకు కృతజ్ఞతలు తెలిపారు.



## పేపర్ లీకేజ్ ఆరోపణలు : ఖండించిన సిబిఎస్ఇ




న్యూఢిల్లీ : ప్రస్తుతం జరుగుతున్న 10, 12 తరగతుల పరీక్షలకు సంబంధించి ప్రశ్నా పత్రాలు లీక్ అయ్యాయని వచ్చిన ఆరోపణల్ని సిబిఎస్ఇ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) సోమవారం ఖండించింది. ఈ ఆరోపణలు నిరాధారమైనవి సిబిఎస్ఇ తెలిపింది. ఈ మేరకు సోమవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఎక్స్‌తోపాటు ఇతర సామాజిక మాధ్యమాలు ఈ ఏడాది (2025) పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పుకార్లు వ్యాప్తి చేస్తున్నాయని బోర్డు దృష్టికి వచ్చింది. ఇవి నిరాధారమైనవి. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను భయాందోళనలకు గురిచేసేందుకు చేస్తున్న ప్రయత్నమని సిబిఎస్ఇ విడదల చేసిన ప్రకటన పేర్కొంది. పరీక్షా ప్రక్రియను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకున్నట్లు బోర్డు హామీ ఇచ్చింది. తప్పుడు సమాచారం ఇచ్చినవారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించింది. సిబిఎస్ఇ వెబ్‌సైట్ ధృవీకరించిన పబ్లిక్ ఛానెల్‌లో అందుబాటులో ఉన్న సమాచారాలపై మాత్రమే ఆధారపడాలని విద్యార్థులను, తల్లిదండ్రులను, పాఠశాలలను బోర్డు కోరింది. ధృవీకరించని వార్తలను నమ్మకుండా తల్లిదండ్రులే పిల్లలకు మార్గనిర్దేశనం చేయాలని సిబిఎస్ఇ సూచించింది. కాగా, శనివారం నుంచి సిబిఎస్ఇ బోర్డు ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. 7,800 పరీక్షా కేంద్రాల్లో 42 లక్షల మంది పరీక్షల్ని రాస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. పదో తరగతి విద్యార్థులు 84 సబ్జెక్టుల్లో 24.12 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఇక 12వ తరగతి విద్యార్థులు 120 సబ్జెక్టుల్లో 17.88 లక్షల మందికి పైగా విద్యార్థులు ఎగ్జామ్స్ రాస్తున్నారు.

## మార్చిలో ప్రార్థనా స్థలాల చట్టం కేసు విచారణ

### - చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా



న్యూఢిల్లీ : 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై వచ్చే నెల మార్చిలో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం తెలిపారు. ఈ కేసుకు సంబంధించి నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉంది. అయితే ఫిబ్రవరి 17న విచారణ జరగనుంది. అయితే ఈరోజు జరగాల్సిన విచారణ మార్చికి వాయిదా పడింది. ఈ బెంచ్‌లో మూడవ న్యాయమూర్తిగా ఉన్న కె.వి విశ్వనాథన్ అందుబాటులో లేరు. ఈయన సుప్రీంకోర్టు మరో బెంచ్‌కి నేతృత్వం వహించాల్సి రావడంతో.. ఆయన అందుబాటులో లేనందున ఈ కేసు విచారణ మార్చికి వాయిదా పడింది. పిటిషర్లలో ఒకరైన సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ ఈ కేసు విచారణపై జస్టిస్ సంజరు ఖన్నా, సంజరు కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు ప్రస్తావించారు. అయినప్పటికీ చీఫ్ జస్టిస్ ఈ కేసులో చాలా పిటిషన్లు దాఖలయ్యాయి. విచారణ చేపట్టడం సాధ్యం కాకపోవచ్చని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు.

## ‘ మళ్ళీ భూ ప్రకంపనలు రావొచ్చు.. అప్రమత్తంగా ఉండాలి ‘





న్యూఢిల్లీ : ‘ మళ్ళీ భూ ప్రకంపనలు రావొచ్చునని.. అప్రమత్తంగా ఉండాలి ‘ అని ప్రధాన మంత్రి మోడి సూచించారు. దేశ రాజధాని ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామున భూకంపం సంభవించిన సంగతి విదితమే. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. ” ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారు ” అని ప్రధాని మోడి పేర్కొన్నారు. ఈ భూకంప ప్రకంపనల గురించి ఢిల్లీలోని స్థానికుడు సుమన్ శర్మ మీడియాతో మాట్లాడుతూ ” భూమి కింద ఏదో విరిగిపోతున్నట్లు అనిపించింది. ఆ పెద్ద శబ్దంతో నేను నిద్రలో నుంచి మేల్కొన్నాను. ఎంతో భయాందోళనలకు లోనయ్యాను. నేను నా ఐదేళ్ల కుమారుడిని ఎత్తుకుని, ప్రాణాలను కాపాడుకునేందుకు ఇంటి నుండి బయటకు పరుగులు తీశాను. నాలాగే చాలా మంది ఇళ్ల నుంచి బయటకు వచ్చి నిలబడ్డారు ” అని తెలిపారు. కాగా చాలా కాలం తర్వాత ఢిల్లీలో ఈ స్థాయి భూకంపం వచ్చింది. ఈ భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ దాఖలు



విజయవాడ: గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తరపున ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌తో పాటుగా వంశీ మెడికల్ రిపోర్టులతో మరో పిటిషన్ కూడా ఇచ్చారు. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యేక వైద్య వసతులు, ఇంటి నుంచే ఆహారం అందించే సదుపాయం కల్పించాలని కోరారు. మరోవైపు.. ఇప్పటికే వంశీని కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తన బెయిల్ పిటిషన్‌లో వంశీ కీలక అంశాలను వెల్లడించారు. బెయిల్ పిటిషన్‌లో భాగంగా వంశీ..‘తనపై రాజకీయ, వ్యక్తిగత కక్షతో కేసులు నమోదు చేశారు. సత్య వర్ధన్‌ను తాను కిడ్నాప్ చేశాననేది అక్రమంగా పెట్టిన కేసు. తన తల్లితో కలిసి ఆటోలో కోర్టుకి వచ్చినట్టు సత్య వర్ధన్ కోర్టుకు తెలిపాడు. గతంలో కోర్టుకు హాజరు కావాలని పలుమార్లు నోటీసులు కోర్టు ఇస్తే సత్య వర్ధన్ వచ్చారు. కేసుతో తనకు సంబంధం లేదని తనను ఎవరూ తిట్టలేదని పోలీసులకు కూడా గతంలోనే సత్య వర్ధన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. అదే విషయాన్ని మళ్లీ కోర్టుకు సత్య వర్ధన్ తెలిపారు తప్ప నా ప్రమేయం లేదు’ అని తెలిపారు. ఇక, మెడికల్ గ్రౌండ్స్‌లో బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. తనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని మరో పిటిషన్ దాఖలు చేశారు. వెన్నుపూస నొప్పి కారణంగా జైలులో తనకు బెడ్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని, ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే జైలు అధికారులతో తనకు వెన్నుపూస నొప్పి ఉందని మంచం కావాలని జైలు అధికారులను కోరారు. జైలు అధికారులు కోర్టులో పిటిషన్ వేసుకోవాలని సూచించడంతో వంశీ పిటిషన్ దాఖలు చేశారు.

# అగ్రదేశాల కురచ బుద్ధి




తమ పనులు కచ్చితంగా, త్వరగా, నాణ్యంగా జరగటానికి అవసరమైన పనిముట్లను రూపొందించుకునే ప్రస్థానంలో మానవులు సాధించిన ప్రగతి అద్వితీయం. తొలినాళ్ల వేట ఉపాయాలు మొదలుకొని నేడు అత్యున్నత శాస్త్ర సాంకేతికత పరిజ్ఞానంగా చెప్పుకుంటున్న కృత్రిమ మేధ (ఎఐ) దాకా ఆవిష్కరణల పథం సాగుతూనే ఉంది. పనిముట్ల మీద ఎవరి ఆధిపత్యం ఉంటుందో - సమాజం మీద వాళ్ల పెత్తనమే చెల్లుబాటు అవుతుంది. అత్యంత వేగవంతమైన, ప్రభావశీలమైన కృత్రిమ మేధ మీద ఆజమాయిషీ, అదుపు, అందుకు అవసరమైన విలువల ప్రతిష్టాపన, సర్వజనీన శ్రేయస్సును కోరే విచక్షణ ఎలా ఉండాలి? ఏయే ప్రామాణికాలతో ఆ ప్రక్రియ సాగాలి? దేశాల మధ్య పరస్పర సహకారం, పారదర్శకత ఎలా ఉండాలి? ఇత్యాది కీలకమైన అంశాలపై చర్చించి, సమాధానాలు, పరిష్కారాలు చూపాల్సిన ఎఐ పారిస్ శిఖరాగ్ర సదస్సు పూర్తిస్థాయి ఫలితాలు ఇవ్వకుండానే ముగియటం నిరాశాజనకం. సదస్సు తీర్మానంపై భారత్, చైనా సహా 60 దేశాలు సంతకాలు చేసినప్పటికీ- అమెరికా, బ్రిటన్ దానికి దూరంగా ఉండడం వాటి పెత్తందారీ వైఖరికి నిదర్శనం. ఎఐ వంటి విస్తృత సాంకేతిక పరిజ్ఞానంపై తమ పట్టు సడలిపోకూడదన్న స్వార్థ బుద్ధికి సంకేతం. విద్య, వైద్యం, పరిశోధన వంటి అనేక రంగాలను, శాస్త్ర సాంకేతిక అంగాలను విశేషంగా ప్రభావితం చేయగలిగిన కృత్రిమ మేధ అన్ని వైపులా పదునున్న కత్తి. వినియోగించేవారి ఉద్దేశాలను బట్టి ఫలితాలు, పర్యవసానాలూ ఉంటాయి. ప్రోది చేయబడిన సమాచారాన్ని ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా లూటీ చేయగలిగిన మతలబు ఇప్పుడున్న మెయిల్, వాట్సాప్, ఫేస్‌బుక్, ఆధార్ వంటి డేటా అనుసంధాన ప్రక్రియల్లో పుష్కలంగా ఉంది. గూగుల్ వంటి సెర్చి ఇంజన్లలో మన అన్వేషణ, గూగుల్ మ్యాపుల్లో మన సందర్శనల సమాచారం ఆధారంగా మన ఇష్టాయిష్టాలను, అలవాట్లను కార్పొరేట్ వాణిజ్య సంస్థలు సులభంగా గుప్పిట పట్టగలుగుతున్నాయి. తమ వ్యాపార ఉత్పత్తుల ప్రచారాన్ని మన మీద కుమ్మరించి, క్రమేణా వినియోగదారుల జాబితాలోకి బదలాయిస్తున్నాయి. ఇలాంటి సాంకేతిక వ్యవస్థ కన్నా అనేక వందల రెట్ల సామర్థ్యాన్ని, వేగాన్ని కలిగిన ఎఐ వేదికలు దుర్వినియోగం కావన్న గ్యారంటీ ఏముంది? వ్యక్తిగత గోప్యత, దేశ భద్రత, భిన్నాభిప్రాయాలకు అవకాశం కచ్చితంగా దొరుకుతుందన్న భరోసా ఏమిటి? ఎఐ పరిజ్ఞానం మీద కొన్ని దేశాలకో, సంస్థలకో గుత్తాధిపత్యం ఏర్పడితే తలెత్తే పరిణామాలకు ఎవరిది బాధ్యత? ఇలాంటి భయాందోళనలు, సందేహాలూ ముప్పిరిగొంటున్న సమయాన విస్తారమైన చర్చలూ, ప్రజాస్వామ్యబద్ధమైన నియమ నిబంధనలు చాలా అవసరం. వాటి మీద ప్రపంచ దేశాల ఏకీభావం చాలా ముఖ్యం. కానీ, సంతకానికి నిరాకరించటం ద్వారా అమెరికా, బ్రిటన్ దేశాలు ఐక్య కార్యాచరణకు అడ్డంకిగా మారాయి. ప్రపంచ ఉమ్మడి లక్ష్యాల నుంచి, తన బాధ్యత నుంచి వైదొలగిపోతూ అమెరికా ఈ వేదిక మీదా తన ఏకపక్ష వైఖరిని ప్రదర్శించటం ఆందోళనకరం. కృత్రిమ మేధ ఆవిష్కరణకు, అభివృద్ధికి వేల కోట్ల రూపాయల పెట్టుబడి, ఏళ్ల తరబడిన కృషీ అవసరమని అమెరికా, బ్రిటన్ వంటి అగ్ర దేశాలూ, కార్పొరేట్ కంపెనీలూ ప్రపంచానికి బోధిస్తే- కొద్ది పెట్టుబడితోనే ఆ పనిని సాకారం చేయొచ్చని చైనా ఇటీవల చాటి చెప్పింది. డీప్‌సీక్ ఆవిష్కరణ ద్వారా సంచలనం కలిగించింది. మెయిల్ మొదలుకొని అన్ని రకాల డిజిటల్ వేదికలను సొంతంగా నిర్మించుకున్న చైనా తన సొంత ముద్రను కాపాడుకుంటోంది. సమాచార సేకరణ, అమ్మకం పెద్ద వ్యాపారంగా మారిన ప్రస్తుత కాలంలో- సొంత సమాచార వ్యవస్థల నిర్మాణం, నిర్వహణ, నియంత్రణలో మనమూ ముందడుగు వేయాలి. గతాన్ని, చరిత్రను వక్రీకరించే సాధనంగా టెక్నాలజీని వాడడమే గొప్పనుకునేలా మన పాలకులు యువతరాన్ని సంకుచిత కూపంలోకి నెడుతున్నారు. శాస్త్రీయ విద్యను, ఆధునిక దృక్పథాన్ని, ప్రజాస్వామిక వాతావరణాన్ని పెంపొందించటం ద్వారా మాత్రమే శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజయాలు సాధించగలం. విచక్షణ, వివేచన, మానవీయతతో కూడిన సమున్నత, సమానత్వ భావనలతోనే కృత్రిమ మేధకు అర్థమూ పరమార్థమూ చేకూరతాయి. ఆ దిశగా పాలకులు ఆలోచించాలి.

# బుల్డోజర్ పాలన




ఉత్తరాదిన కొందరు నిందితుల ఇళ్లు, వ్యాపార సంస్థలను బుల్డోజర్లతో నేలమట్టం చేయడంలాంటి ఆటవిక చర్యలు పెరిగిపోయిన నేపథ్యంలో సుప్రీం కోర్టు తలంటిన తరువాత ఆయా రాష్ట్రాల్లోని పరివార్ పాలకులు వెనక్కు తగ్గారుకానీ ఇప్పుడు ఢిల్లీ పాదుషాలు పార్లమెంటులో బిల్లుల బుల్డోజింగ్‌కు తెగబడడం దారుణం. గురువారంనాడు పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్ బిల్లు సవరణలు, జెపిసి నివేదిక విషయంలో అధికార పార్టీ వ్యవహరించిన తీరు పార్లమెంటరీ సాంప్రదాయాలను మంటగలపడమే! కేంద్ర సర్కారు రూపొందించిన వక్ఫ్ బిల్లు అత్యంత వివక్షాపూరితమైనది. దానిపై పార్లమెంటు లోపల, వెలుపల నిరసనలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఆ ధాటిని తట్టుకోలేని పరిస్థితుల్లో ఆ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపారు. జెపిసి ఎలా వుండరాదో ఒక ఉదాహరణగా పేర్కొనదగిన రీతిలో ఆ ఛైర్మన్ దాన్ని నిర్వహించారు. సంబంధిత సంస్థలు, వ్యక్తులు తమ అభిప్రాయాలను జెపిసి కి వివరించే అవకాశం కల్పించలేదు సరికదా అందులో సభ్యులుగా వున్న ఎంపీలను కూడా మాట్లాడనివ్వని పరిస్థితి నెలకొంది. దాంతో హైదరాబాద్‌తో సహా పలుచోట్ల జెపిసి సభ్యులు బైఠాయింపులు, ఆందోళనలు చేశారు కూడా. తమ అభిప్రాయాలను ఛైర్మన్ పరిగణనలోకి తీసుకోవడంలేదని లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం దక్కలేదు. ఇంతా జరిగాక జెపిసి సభ్యులు తమ అసమ్మతి నివేదికలు కమిటీకి సమర్పించారు. జెపిసి ఛైర్మన్‌కు, ఆయన్ను నడిపించిన పెద్దలకూ ఏమాత్రం ఇంగితం వున్నా అసమ్మతి నోట్‌లను జెపిసి నివేదికలో చేర్చి పార్లమెంటు ముందుంచేవారు. కానీ అది కూడా చేయకపోవడంతో పార్లమెంటులో ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేయక తప్పలేదు. వాటిని చేర్చుతామంటూనే ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్యే వక్ఫ్ సవరణ బిల్లుపై నివేదికకు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం లభించడం విచారకరం. ఇప్పుడు వక్ఫ్ ఆస్తులను లాక్కుంటున్నారని, ఆ తరువాత గురుద్వారాలు, చర్చిలు, ఆలయాల ఆస్తులను లాక్కుని తమ మిత్రులకు కట్టబెడతారన్న ప్రతిపక్షాల విమర్శ సత్యదూరం కాదు. ఈ నివేదికకు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్‌లోని ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉండడం ఆహ్వానించదగినది. వక్ఫ్ బిల్లు సవరణలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక మతానికి చెందినవారిపైన, వారి ఉమ్మడి ఆస్తులపైన వివక్షాపూరిత దాడి చేసింది. ఆ సవరణల్లోని అంశాలు వక్ఫ్ మూల బిల్లుకు వ్యతిరేకమైనవేగాక భారత రాజ్యాంగ లౌకిక స్ఫూర్తికి విఘాతం కల్పించేవే. ఇప్పుడు ఒక మతం విషయంలో మొదలైన దాడి ఆ తరువాత ఒక్కొక్కటిగా మైనార్టీ మతాలన్నిటిపై సాగుతుందన్న సంగతి అందరికీ తెలిసిందే! చివరికి మెజార్టీ మతానికి చెందినవారిలోనూ అధికార పక్షానికీ లేదా అధినేతలకూ గిట్టని వారిని సైతం వదిలిపెట్టరు. ఇటువంటి నిరంకుశ పోకడలు అక్కడికే దారి తీస్తాయని ప్రపంచ చరిత్ర చెబుతోంది. ఒకే దేశం-ఒకే భాష, ఒకే దేశం-ఒకే కార్డు, ఒకే దేశం-ఒకే యూనిఫాం వంటి నినాదాలతో మొదలైనదల్లా అలా అలా ఒకే దేశం-ఒకే పార్టీ, ఒకే దేశం-ఒకే మతం అనే స్థితికి చేరుకుంటుంది. ఆ తరువాత ఒకే దేశం-ఒకే నాయకుడు, అదే అధ్యక్ష తరహా పాలన ఇదీ జరగబోయే పరిణామ క్రమం అంటూ పలువురు దేశ భక్తులు చేస్తున్న హెచ్చరికలు అందరి గమనంలోనూ ఉండాలి. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ విధానం. వలస పాలనకు వ్యతిరేకంగా రెండు వందల ఏళ్లు సాగిన జాతీయోద్యమంలో ఆ ఐక్యత వెల్లివిరిసింది. అంతటి గరిష్ట ఐక్యతవల్లనే రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అంతరింపజేయడం సాధ్యమైంది. అన్ని మతాలు, కులాలు, తెగలు, ప్రాంతాలవారందరూ ఒక్కతాటిపై నిలిచి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి, ఈ దేశాన్ని పాలించడానికీ రాజ్యాంగం ఏర్పాటైంది. ఇప్పుడు ఆ రాజ్యాంగ మౌలిక స్వరూపానికి తూట్లు పొడిచేలా కొత్త కొత్త చట్టాలు, ఉన్నవాటికి సవరణలు, సరికొత్త కోడ్ లను పరివార్ పాలకులు తీసుకొస్తున్నారు. ప్రజలంతా అప్రమత్తమై అటువంటి బిల్లులను, చట్టాలను ప్రతిఘటించాలి. దేశ స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజం లను కాపాడుకోవాలి.

# మట్టి మనుషులపై జాలి చూపని కేంద్రం



‘దేశమంటే మట్టి కాదోయ్-దేశమంటే మనుషులోయ్’ అన్న గురజాడ అప్పారావు మాటలను 2025-26 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉటంకించారు. కానీ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) చేసిన బడ్జెట్ కేటాయింపులను చూసినట్లయితే బిజెపి నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం మట్టి పని చేసుకొని బతికే వారిని మనుషులుగా చూడడంలేదని చెబుతు న్నాయి. 2020-21 నుంచి 2025-26 వార్షిక బడ్జెట్ వరకూ చూసినట్లయితే ఉపాధి హామీ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నాయి. కూలి పనులు చేసుకొని బతుకుతున్న పేదలకు పట్టెడు మెతుకులు దొరకని పరిస్థితిని మోడీ ప్రభుత్వం సృష్టిస్తోంది. మరోవైపు చెల్లింపులో ఆధార్‌కు అనుసంధానం చేసి కూలీల సంఖ్యను తగ్గించి గ్రామీణ ప్రజల జీవనోపాధిని దెబ్బ తీస్తోంది. ఉపాధి హామీని నీరుగార్చేందుకు రకరకాల ఎత్తులు వేస్తోంది. బడ్జెట్ కేటాయింపులు తగ్గించేందుకు కొత్త కొత్త పద్ధతులు అమలు చేస్తోంది. ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేని గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ హాజరు విధానం ముందుకు తెచ్చింది. కూలి డబ్బుల చెల్లింపులో ఆధార్ ఆధారిత చెల్లింపు విధానం (ఎ.బి.పి.ఎస్) ప్రవేశ పెట్టింది. నకిలీ, తప్పుడు జాబ్‌కార్డులు, వలసలు వెళ్లడం, పట్టణ పరిధిలోకి వచ్చిన గ్రామాల కూలీల జాబ్‌కార్డులు రద్దు చేయడం వంటి పలు కారణాలు, సాకులు చూపి కూలీల సంఖ్యను తగ్గించి గ్రామీణ ప్రజల జీవనోపాధిని దెబ్బ తీస్తోంది. మరోవైపు బడ్జెట్‌లో ఉపాధి పనులకు కోత పెట్టడంతో ఆ ప్రయోజనం పొందుతున్న వ్యవసాయ కూలీలు బతకడానికి వలసలు పోవాల్సిన పరిస్థితి కల్పిస్తోంది. 2022-23, 2023-24లో కోటి 55 లక్షల మంది వ్యవసాయ కూలీల పేర్లను తొలగించినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేశ్ పాశ్వాన్ ఈ ఫిబ్రవరి 4న లోక్‌సభలో వెల్లడించారు. 2022-23లో 86,17,887 మంది, 2023-24లో 68,86,532 మంది కూలీల పేర్లను తొలగించినట్లు ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. వికసిత్ భారత్‌లో వ్యవసాయ కూలీలకు స్థానం, భద్రత లేని విషయం కనబడుతోంది. బిజెపి పాలిత రాష్ట్రాలు గుజరాత్‌లో 4,60,262 మంది పేర్లను, మధ్యప్రదేశ్‌లో 24,17,846, ఒడిశాలో 11,30,926, ఉత్తరప్రదేశ్‌లో 22,55,231 రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో 8,69,739 మంది పేర్లు, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్య పార్టీల పాలిత రాష్ట్రాలు బీహార్‌లో 16,41,457 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 8,46,597 మంది పేర్లను, జాబ్‌కార్డులను తొలగించాయి. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు కఠినంగా వున్నప్పటికీ అమల్లో లోపాలు జరగకుండా సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం అప్రమత్తం కావడంతో కేరళలో 66,198 మంది మాత్రమే ప్రభావిత మయ్యారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలన్న నిర్దేశిత నిబంధనలను సవరించి, ఏడాదికి 200 రోజులకు తక్కువ కాకుండా పనిదినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం వంటివి డిమాండ్ చేస్తున్నాయి. కూలీలకు పని దినాలు, వేతనాలు పెంచడానికి బడ్జెట్ నిధుల కేటాయింపులు పెంచకుండా కేంద్రం కోత పెడుతోంది. 2020-21లో రూ.1,11,170 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం క్రమంగా ఆ ఖర్చులు ఏటా తగ్గించుకుంటూ వస్తోంది (పట్టిక). 2025-26 బడ్జెట్లో రూ.86 వేల కోట్లు కేటాయించింది. గ్రామ స్థాయిలో ఎటువంటి విచారణ చేయకుండా కూలీల పేర్లు తొలగించడాన్ని తన పరిశీలనలో గుర్తించినట్లు లిబ్ టెక్ ఇండియా పరిశోధకులు చక్రధర్ తెలిపారు. శాస్త్రీయత లేకుండా, అన్యాయంగా తొలగించిన కూలీలకు జాబ్‌కార్డులు మంజూరు చేయాలని లిబ్ టెక్ సూచించింది. ఉపాధి పనులు చేసిన కూలీలకు సకాలంలో కూలి చెల్లించడంలేదు. నిబంధనల ప్రకారం పని చేసిన 15 రోజుల్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయడంలేదు. 2025 జనవరి 27 నాటికి కూలీలకు మోడీ ప్రభుత్వం రూ.6,433.95 కోట్లు బకాయి వుంది.



## రాష్ట్రంలో 'కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో'..

బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



కరీంనగర్: కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్..మేధావులారా.. బాకీల సర్కార్‌ను బండకేసి బాదండి' అంటూ బీజేపీ కేంద్రమంత్రి బండిసంజయ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ బీజేపీ మండలాధ్యక్షులతో నిర్వహించిన టీచర్ ఎమ్మెల్సీ సమావేశంలో బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి తీరును చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో తెలియని పరిస్థితి. కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ మంత్రుల్లో, ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది. కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కొంటోంది. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్..నిరుద్యోగులకు 56 వేల నిరుద్యోగ భృతి.2 లక్షల ఉద్యోగాల బాకీ.. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు బాకీ. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి స్కూటీ బాకీ. ప్రతి టీచర్లు సహా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నాలుగు డీఏలు బాకీ. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రెండో పీఆర్సీ బాకీ. ప్రతి విద్యార్థికి, కాలేజీ యాజమాన్యానికి ఫీజు రీయింబర్స్ మెంట్ బాకీ.ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓల్డ్ పెన్షన్ స్కీం బాకీ. జీపీఎఫ్‌లో దాచుకున్న డబ్బులు కూడా బాకీ. మేధావులారా..బాకీల సర్కార్‌ను బండకేసి బాదండి. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత తెలంగాణలో అధికారంలోకి వచ్చేదాకా ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీదే. బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది. కాంగ్రెస్‌తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది. బీసీల్లో ముస్లింలను చేర్చి బీసీలను మోసం చేస్తున్నారు. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదు?.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?' అని బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు.

## కాంగ్రెస్ నుంచే బీసీ ముఖ్యమంత్రి అవుతాడు: టీపీసీసీ చీఫ్



హైదరాబాద్: టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఏదో ఒక రోజు కాంగ్రెస్ నుంచి ఒక బీసీ ముఖ్యమంత్రి అవుతాడన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ఈ ఐదేళ్లు రేవంత్ రెడ్డే తెలంగాణకు సీఎం గా ఉంటారని వ్యాఖ్యానించిన మహేష్ గౌడ్.. ఏదో ఒక రోజు తెలంగాణ రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని కూడా చూస్తామన్నాను. అది కూడా కాంగ్రెస్ నుంచే బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని వ్యాఖ్యానించారు. అదే సమయంలో కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్.. ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడటం కరెక్టా అని ప్రశ్నించారు మహేష్ గౌడ్. దశాబ్దాలు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలో ఒక్క బీసీ వ్యక్తిని కూడా ఎందుకు ముఖ్యమంత్రిని చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించిన సంగతి తెలిసిందే. శనివారం నల్లగొండ బీజేపీ కార్యాలయంలో మాట్లాడిన కిషన్‌రెడ్డి.. తెలంగాణలో ఇప్పటివరకూ బీసీ వ్యక్తిని ఎందుకు ముఖ్యమంత్రిగా చూడలేకపోయామనే కోణాన్ని లేవనెత్తుతూ.. అందుకు కాంగ్రెస్ పార్టీనే కారణమని విమర్శించారు. దీనికి బదులుగా టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి బీసీ వ్యక్తిని సీఎంగా చూస్తామన్నారు.

## 'అద్దాలు పగులగొడితే.. ఈడ్చుకెళ్లాల్సిందే'




యూపీలో జరుగుతున్న కుంభమేళా నిర్వహణ విషయంలో ప్రభుత్వం ఎంత పకడ్బందీగా వ్యవహరిస్తున్నప్పటికీ, కొన్ని విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తొలుత ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట, తాజాగా న్యూఢిల్లీలో తొక్కిసలాట.. ఈ రెండూ ఉదంతాలకు అధికారుల వైఫల్యమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. వీటిపై సోషల్ మీడియాలో రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఇదిలావుండగా కుంభమేళాకు వెళుతున్న రైలుకు సంబంధించిన ఒక వీడియో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో కొందరు ప్రయాణికులు స్టేషన్‌కు వచ్చిన రైలు డోర్ లాక్ అయి ఉండటాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు. ఒక యువకుడు అసహనంతో రగిలిపోతూ, గట్టిగా కొడుతూ, రైలు కోచ్ అద్దాలను పగులగొట్టే ప్రయత్నం చేస్తాడు. దీనిని గమనించిన ఒక రైల్వే పోలీసు ఆ యువకుని షర్టు కాలర్ పట్టుకుని, కొడుతూ లాక్కెళుతున్న దృశ్యాన్ని వీడియోలో చూడవచ్చు. ఈ వీడియోను చూసిన కొందరు యూజర్స్ పోలీసుల చర్యను మెచ్చుకుంటున్నారు. అద్దాలు పగులగొట్టేవారిని అలా ఈడ్చుకెళ్లాల్సిందేనంటూ సలహా ఇస్తున్నారు.

## ఆదాయంలో షిర్డీ, వైష్ణోదేవిలను దాటిన అయోధ్య



అయోధ్య: యూపీలోని అయోధ్యలోని నూతన రామాలయంలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపన జరిగినది మొదలు భక్తులు తండోపతండాలుగా అయోధ్యకు తరలివస్తున్నారు. ఇప్పుడు యూపీలో జరుగుతున్న కుంభమేళాకు వచ్చిన భక్తులు అయోధ్యకు వచ్చి, బాలరాముణ్ణి దర్శించుకుంటున్నారు. ఇక్కడకు వచ్చిన రామభక్తులంతా ఆలయానికి భారీగా విరాళాలు ఇ?వ్వడంతో పాటు పెద్ద ఎత్తున కానుకలు సమర్పించుకుంటున్నారు. కానుకల విషయంలో అయోధ్య అటు షిర్డీ, ఇటు వైష్ణోదేవి అలయాలను దాటేసింది. అయోధ్య రామాలయంలో బాల రాముని ప్రాణప్రతిష్ఠ 2024, జనవరి 22న జరిగింది. అప్పటి నుంచి నేటివరకూ 13 కోట్ల మంది బాలరాముణ్ణి దర్శించుకున్నారు. అయోధ్య ఆలయానికి అందుతున్న కానుకల విషయానికొస్తే స్వర్ణదేవాలయం, వైష్ణోదేవి, షిర్డీ ఆలయాలకు మించిన రీతిలో కానుకలు అందుతున్నాయి. గడచిన ఏడాదిలో ఆలయానికి కానుకలు, విరాళాల రూపంలో మొత్తం రూ. 700 కోట్లు అందింది. మహాకుంభ్ ప్రారంభమయ్యాక రూ. 15 కోట్ల ఆదాయం సమకూరింది. దేశంలో అత్యధికంగా ఆదాయం అందుతున్న 10 ఆలయాలలో అయోధ్య మూడవ స్థానానికి చేరింది. ఒక నివేదికను అనుసరించి చూస్తే షిర్డీ ఆలయానికి ఏటా రూ. 450 కోట్ల వరకూ ఆదాయం సమకూరుతుండగా, వైష్ణోదేవికి ప్రతీయేటా రూ. 400 కోట్ల వరకూ ఆదాయం అందుతోంది.

# 'పెన్షన్' పత్రిక



ఆ జ్ఞానము అచట ఉన్నది. పండిన అనుభవాల రాశి పోగుబడి ఉన్నది. వేళ్లకు వయసు వచ్చినది కాని కలానికి కాదు సుమా. విశాలమైన తలపులు చెప్పవలసిన సంగతులు ఒకటా రెండా? మేము విశ్రాంతిలో లేము. అక్షరాల ఆలోచనల్లో ఉన్నాం. గత యాత్రకు కొనసాగింపులో ఉన్నాం. మేము నడవవలసిన దారి తెరిచిన పుటల మీదుగా సాగుతుంది. పాఠకుల మనోరథాల మీదుగా విహరిస్తుంది. ఊహలకు ఊపిరి పోస్తే మాకు ఆయువు. పాత్రలతో సంభాషిస్తే మాకు ఉత్సాహం. మేమెవరమో మీకు తెలుసా? మా లోపల ఏముందో మీకు ఎరుకేనా? 'మా నాన్న అదృష్టవంతుడు. చనిపోయే వరకూ రాస్తూనే ఉన్నాడు. రాసిన దాని కోసం పత్రికలు ఎదురు చూశాయి. ప్రచురించి మర్యాద చేశాయి. ఆయన రచయితగా జీవించి రచయితగా మరణించాడు. నేనూ ఉన్నాను. కథ రాస్తే ఎక్కడ ఇవ్వను. రాయకుండా ఎలా బతకను?' పెన్షనర్ వయసున్న ఒక రచయిత అన్న మాటలు ఇవి. నేటి తెలుగు రాష్ట్రాల్లో యాభైలు దాటి, రచనాశక్తితో ఉన్న వారి ఆవేదనంతటికీ ఈ మాటలు శోచనీయమైన ఆనవాలు. ఒక రచయిత పరిణతి యాభైల తర్వాతే రచనల్లో వ్యక్తమవుతుంది. అనుభవాల సారము, వాటి బేరీజు, వాటిపై వ్యాఖ్యానం, వాటితో నేటి తరానికి చెప్పవలసిన జాగరూకత, వాటి నమోదు, తద్వారా బలపడే సారస్వత సంపద... ఏ జాతికైనా పెను పెన్నిధి. దురదృష్టం, కాలమహిమ తెలుగు రాష్ట్రాల్లో పత్రికలు కనుమరుగైపోయాయి. సాహిత్య పత్రికలు, చిన్న పత్రికలు, వీక్లీలు.... ఎంత రాసినా వేసే మంత్లీలు... బైమంత్లీలు... క్వార్టర్లీలు.... ఏ బస్టాండ్ బడ్డీకొట్టులోనో అందుకునే అపరిచిత పాఠకుడికై వాటి అందుబాటు... ఎక్కడ... ఎక్కడా? 'మీ రచనను ప్రచురణకు స్వీకరించాం' కార్డు ముక్క, దానికి ఫలానా చిత్రకారుడు వేసే గొప్ప బొమ్మ, పోస్టులో పత్రిక అందడం, మరికొన్ని రోజులకు సంబరంగా సంతకం చేసి తీసుకునే పారితోషికపు మనీఆర్డర్... ఎక్కడ... ఎక్కడా? కంప్యూటర్ స్క్రీన్ కో, సెల్‌ఫోన్ కురచదనానికో సంతృప్తి పడే నేటి పాఠకులు ఉండుగాక. కాని పెద్దలు ఉన్నారు. కాగితపు వాసనను పీల్చి, అక్షరాలను వేళ్లతో తడిమిగాని సంతృప్తి పడని ప్రాణాలున్నాయి. కట్టె కొట్టె తెచ్చేలా కాకుండా, అరచేత్తో లోడేదే లోతు అనుకునే రచయితల్లా కాకుండా, తమ రచనలతో చెరువులనూ, కడలి కెరటాల సంచలనాత్మలనూ సృష్టించిన చేతులు ఉన్నాయి. వారి సంగతి ఏమిటి? వారికేదైనా పెన్షన్ కావాలని ఎవరైనా ఆలోచించారా? 1970-90ల మధ్య కాలంలో కథ అంటే కనీసం ఐదారు పేజీలు ఉండేది. పెద్దకథలు ఉండేవి. నవలికలు, సీరియల్ నవలలు, గల్పికలు, ప్రహసనాలు, ఆత్మకథలు, జ్ఞాపకాలు, సంవాదాలు, అనువాదాలు, ఇంటర్వ్యూలు... ఇవన్నీ రాసినవారు, ఇచ్చినవారు ఇంకా ఉన్నారు. జనాభా లెక్కల్లో గల్లంతై పోలేదు. వీరు రాయగా చదివి అభిమానులు అయినవారు ఉన్నారు. బండలై పోలేదు. ఈ రాసే వారు రాయడానికీ... ఈ చదివేవారు అనుసంధానమై చదవడానికీ... అవసరమైన వేదికలే తెలుగునాట లేవు. ఈ రచయితలకు, పాఠకులకు ఒక పెన్షన్ స్కీమ్ కావాలి. వీరి అనుభవాన్ని, ఆత్మగౌరవాన్ని మన్నిస్తూ వీరి రచనలకు చోటు కల్పించడం కోసం ఒక పథకం కావాలి. కొత్త తరాలతో పోటీ పడుతూ డిజిటల్ క్యూలలో దూరి బుకింగ్ కోసం వీరు చేయి దూర్చరని గ్రహించడం అత్యవసరం. అదొక్కటేనా? పునఃపఠనం సంగతో? ఎంతో రాసి, ఎన్నో క్లాసిక్స్ ఇచ్చిన రచయితలను రీవిజిట్ చేయడానికి ఒక్క కాగితపు పుట ఇంత పెద్ద జాతికి లేకపోవడం విషాదమా, కాదా? 'ఏజ్‌లెస్ ఆథర్స్'... 65 ఏళ్లు ఆపైన వయసున్న వారి రచనలనే క్రమం తప్పకుండా వెలువరించే సంకలనాల వరుస ఇది. 'క్రోన్ : విమెన్ కమింగ్ ఆఫ్ ఏజ్'... ఇది అరవైలు దాటిన స్త్రీల రచనలు ప్రచురించే పత్రిక. 'పాసేజర్'... యాభై ఏళ్ల తర్వాత రాసిన వారివే ఈ పత్రిక వేస్తుంది. 'ఎనభై ఏళ్లు పైబడిన వారు రాయట్లేదే అని చింతించాం. కాని ఇప్పుడు ఆ వయసు వారూ వచ్చి రాస్తున్నందుకు సంతోషంగా ఉంది' అని ఆ పత్రిక పేర్కొంది. 'రీ ఇన్వెన్షన్ ఆఫ్టర్ రిటైర్‌మెంట్'... స్లోగన్‌తో యాభైలు దాటిన రచయితల రచనలు మాత్రమే వేసే పత్రికలు పాశ్చాత్య దేశాల్లో ఉన్నాయి. వారి మానసిక ఆనందానికి అవి అవసరం అని ఆ యా దేశాలు భావిస్తున్నాయి. మన దేశంలో ఇతర భాషల్లో పత్రికలు సజీవంగా ఉన్నాయి కాబట్టి వారికి ఈ బెడద తెలియదు. తెలుగు సీనియర్స్‌కే సమస్య అంతా! వీరు చదివిన వందల పుస్తకాల నుంచి విలువైన మాటలు చెప్పాలా, వద్దా? వేయిదీపాల మనుషులు వీరు అనే సోయి మనకు ఉందా? 'రాయాలంటే ఎక్కడ రాయాలి' అనుకునే కవులు, రచయితలు, ఆలోచనాపరులు, విమర్శకులు, నాటకకర్తలు, వ్యంగ్య విన్యాసకులు నేడు ఎందరో నిశ్శబ్దంగా ఉన్నారు. లోపలి వెలితితో ఉన్నారు. వీరి సృజన సన్నగిల్లలేదు. మరింత విస్తరణను కోరుకుంటోంది. వీరిని నిర్లిప్తంగా ఉంచడమంటే కనబడని గోడల జైలులో పెట్టడమే! సాంస్కృతిక ఆస్తిపత్రాలు గల్లంతు చేసుకోవడమే. ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, ఇద్దరు సంపాదక సిబ్బందితో ఏ రాష్ట్ర సాంస్కృతిక శాఖ అయినా ఏ యూనివర్సిటీ అయినా ఏ బాధ్యత గల్ల సంస్థైనా ప్రతి నెలా 'పెన్షన్ పత్రిక' నడపవచ్చు. పెన్షన్లు వ్యక్తిగత హితానికైతే ఇది సామాజిక హితానికి! అమరావతి, మూసీల ఖర్చులో దీనికై వెచ్చించవలసింది 0.0000001 పైసా. ఈ కొత్త పెన్షన్ కోసం డిమాండ్ చేద్దాం!

# కార్పొరేట్లకు రెడ్ కార్పెట్



చట్టాలన్నీ ఉన్నోళ్ల చుట్టాలేననేది మనం తరచూ వింటున్న మాటే కాదు, పదే పదే నిజమవుతున్న మాట కూడా. అయితే చీకట్లో దీపంలా ఈ చట్టాలను ప్రజాపక్షం చేస్తున్న ఘటనలూ లేకపోలేదు. కానీ ఇలాంటివి బహు అరుదు. ప్రగతిశీల, వామపక్ష శక్తుల పాలనలో తప్ప బూర్జువా పార్టీల పాలనలో వాటిని చూడలేం. ఇటీవల వెలువడిన తాజా వార్తలు కొన్ని దీన్ని మరోసారి రుజువు చేస్తున్నాయి. అందులో మొదటిది.. అమెరికా లో విదేశీ అవినీతి కార్యకలాపాల చట్టం (ఎఫ్‌సీపీఏ-1977) అమలును నిలిపివేయడం. రెండవది, ఒక సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభు త్వం ఏకంగా సరిహద్దు భద్రతా నిబంధనలనే సవరించడం. మూడవది, శ్రీలంకలోని పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ వైదొలగడం. ఈ మూడు వార్తలూ భారత అపర కుబేరుడు అదానీకి సంబంధించినవే కావడం గమనార్హం. సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం ఆంధ్రా, ఒడిశా, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జమ్మూకశ్మీరు అధికారులకు అదానీ గ్రీన్ సంస్థ రూ.2,100 కోట్లు ముడుపులుగా ఇచ్చిందని.. లంచాల వ్యతిరేక చట్టాలకు కట్టుబడి ఉంటామని ఇచ్చిన హామీని అతిక్రమించి ఈ ప్రాజెక్టుల కోసం అమెరికాలో రుణసేకరణ చేసిందని.. గతేడాది నవంబరులో జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెరికా న్యాయశాఖ గుర్తించడం, ఆమేరకు తమ విదేశీ అవినీతి కార్యకలాపాల చట్టం కింద కేసులు నమోదు చేయడం తెలిసిందే. కానీ అమెరికా తాజా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..ఏ చట్టం కింద అదానీని ప్రాసిక్యూట్ చేయాల్సివుందో ఆ చట్టం అమలునే ఇప్పుడు నిలిపివేశారు. ఈ కేసులతో స్వదేశంలో, విదేశాల్లో తీవ్ర ఇరకాటంలో పడిన అదానీకి భారీ ఊరట కలిగించారు. సరిగ్గా మోడీ అమెరికా పర్యటనకు ముందే ఈ చర్య చోటుచేసుకోవడంతో.. ఇది ప్రధాని ఆప్తమిత్రుడైన అదానీ కోసం ట్రంప్ ఇచ్చిన "అడ్వాన్స్ గిఫ్ట్" అంటూ వెల్లువెత్తుతున్న విమర్శలు సత్యదూరమేమీ కాదు. నరేంద్ర దామోదర మోడీ, డొనాల్డ్ ట్రంపుల "అపూర్వ మైత్రి" కారణంగా అదానీకి లభించిన ఈ ఉపశమనం పొట్టకూటికోసం అమెరికా వెళ్లిన అసంఖ్యాకులైన వలసదారులకు లభించకపోవడం వైచిత్రి! ఇదిలావుంటే భారత ప్రభుత్వమేమైనా తక్కువతిందా ఇదే అదానీకి చెందిన సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం సరిహద్దు భద్రతా నిబంధనలనే సవరించేసింది! ఈ విషయమై 'గార్డియన్' పత్రిక ఓ కథనాన్ని ప్రచురించింది. అదానీ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుదుత్పత్తి ప్లాంటును గుజరాత్ లోని ఖావ్‌డాలో నిర్మిస్తోంది. 2020 లో ప్రధాని మోడీ స్వయంగా ఈ ప్రాజెక్టును ఆవిష్కరించారు. అయితే, రక్షణ శాఖ నిబంధనల ప్రకారం దేశసరిహద్దు నుంచి పది కిలోమీటర్ల వరకు ఎలాంటి భారీ ప్రాజెక్టులు, నిర్మాణాలు, రోడ్లు నిర్మించడానికి వీల్లేదు. కానీ ఈ ఖావ్‌డా ప్రాజెక్టు పాకిస్థాన్ సరిహద్దుకు కేవలం కిలోమీటరు దూరంలోనే ఉంది. అయినప్పటికీ అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాలే ఉండటంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన అనుమతులను, భూములను కేటాయించటమేగాక.. కఠినమైన జాతీయ భద్రతా నిబంధ నలను కూడా సవరించాయని 'గార్డియన్' తన కథనంలో పేర్కొంది. ఇలా కేవలం ఒక వ్యక్తి కోసం చట్టాల అమలును నిలిపివేయడం, భద్రతా నిబంధనలనే సవరించడం సంపన్నుల కోసం తప్ప సామాన్యుల కోసం సాధ్యమవుతుందా? మిశ్రమ ఆర్థికవ్యవస్థతో మొదలైన స్వతంత్ర భారత ప్రస్థానం.. కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ స్వాగతాలు పలికే దశకు చేరుకుంది. దేశానికి కీలకమైన రంగాల్లో ఒకప్పుడు ప్రభుత్వమే కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ప్రపంచీకరణ, సరళీకరణ పేరుతో పూర్తిగా ఆ కాడిని పక్కన పడేశాక బడా కార్పోరేట్లదే రాజ్యమైపోయింది. కోటానుకోట్ల పెట్టుబడులతో దేశ ఆర్థికవ్యవస్థను, ప్రభుత్వాలనే శాసించే స్థాయికి అవి విస్తరించాయి. ఈ తిమింగలాల ధాటిని తట్టుకుని నిలబడగల దమ్మూధైర్యం ప్రభుత్వాలకు లేకపోగా వారి కనుసన్నల్లో మెలుగుతూ వారి అనుకూల విధానాలతో "జీ హుజూర్" అంటున్నాయనడానికి ఇవి తార్కాణాలు. ఇక మూడవది ఇందుకు భిన్నమైనది. శ్రీలంకలోని పవన విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వైదొలుగుతున్నట్టు అదానీ గ్రూపు వెల్లడించింది. లంచాలు ముట్టజెప్పి విద్యుత్ ఒప్పందాలు చేసుకుందని అదానీ గ్రూపుపై అమెరికాలో కేసులు నమోదవ డమేగాక, ఈ ప్రాజెక్టుల కోసం భారత ప్రధాని మోడీ గత శ్రీలంక ప్రభుత్వాలను పరోక్షంగా ప్రభావితం చేశారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆ దేశ నూతన అధ్యక్షుడు, వామపక్ష నేత దిసనాయకే ప్రభుత్వం అదానీ సంస్థతో విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ప్రకటించింది. అవినీతిని నిర్మూలించి, దేశాన్ని వృద్ధి పథంలో నడిపిస్తాననే హామీకి అనుగుణంగా అదానీ ప్రాజెక్టులపై సమీక్ష ప్రారంభించింది. ఇది అదానీ గ్రూప్‌నకు ఊహించని భారీ ఎదురుదెబ్బ. అందుకే అదానీ గ్రూపు తాజాగా శ్రీలంకలో విద్యుత్ ప్రాజెక్టుల నుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయినా అదానీ గ్రూప్ కంపెనీలు ప్రతిపాదిస్తున్న ఖర్చులో దాదాపు మూడింట రెండొంతుల ధరకే చిన్నచిన్న పునరుత్పాదన ఇంధన సంస్థలు విద్యుత్తును అందిస్తుంటే.. అదానీతో అంటకాగడానికి అదేమీ మోడీ సర్కారు కాదు కదా..! ప్రజాపక్షం వహించే ఏ ప్రభుత్వమూ అలా చేయదని శ్రీలంక ప్రభుత్వం నిరూపించింది. చట్టాలు అసంఖ్యాకులైన ప్రజల ప్రయోజనం కోసమా? లేక గుప్పెడుమంది పెట్టుబడిదారుల కోసమా? అన్నది వాటిని ఉపయోగించే పాలకపార్టీల వర్గస్వభావాన్ని, విధానాలను బట్టి ఉంటుందనడానికి ఇదో నిదర్శనం.

# ఏది ఉచితం! ఏదనుచితం..!



ఏది ఉచితం! ఏదనుచితం! ఏది శ్రమఫలం! ఏది దోపిడితనం! ఓ మహాత్మా! ఓ మహర్షీ!' అని తత్వగీతాన్ని పాడుకోవాలేమో! లేదా కళ్లుమూసుకున్నా, వింటూవున్న న్యాయదేవత చెవి వద్దచేరి పాడి వినిపించాలి గొంతెత్తి. ఈ ఉచితాలెందుకు అనే మాట ఇప్పటిదేం కాదు. ఎప్పటి నుండో నిండిన బొజ్జల విశ్రాంత గాన విన్యాసాలే! కుబేరుని శ్రమ జీవనానికి మురిసిపోయే సరస హృదయులు వీళ్లు. రాజులు, భోజరాజులు, ఆదానీ అంబానీల నిరంతర శ్రమల మూలంగా విరాజిల్లెడి మహాభాగ్య, మహత్ సౌఖ్య వ్యాఖ్యానా దురంధరులు. కోవిదులు. ఉచితాలపై వీళ్లకు ఎక్కడలేని బెంగ. సామాజిక గమనమే మారిపోతుందనే వేదన. పనిలేని శరీరాలు కొవ్వుతో నిండిపోతాయనే భయం. సోమరితనం మిద్దెల్లో ఊయల లూగుతుందేమోననే విశ్లేషణ వీరిది. ఎంతమాట! ఎంతమాట! అద్దాలలో వందలకొద్ది తమ రెక్కలను పొద్దంతా ఎండలో వానలో విరామమెరుగక చెమటను చిందించేందుకు వరుసలు కట్టే మనుషులను వీళ్లెప్పుడైనా చూశారా! వంచిన నడుమును ఎత్తకుండా పొలాల్లో నాట్లునాటుతూ, కలుపుతీస్తూ, కోతలు కోస్తూ, నూర్పిడి తీస్తూ ధాన్యాన్ని రాశులుగా పోస్తున్న మట్టి మనుషుల చెమట బొట్లను ఎప్పుడైనా కళ్లారా తిలకించారా! భూమి పొరల్లో, సముద్రాల్లో, కొండల్లో, కోనల్లో, పరిశ్రమల్లో, రోడ్లపైనా, మురికిదారుల్లో రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి కష్టాన్ని కన్నారా! ఏ రెక్కలు నిత్యం పనిచేస్తే ఆకాశన్నంటే హర్మ్యాలు నిర్మితమవుతున్నాయో, ఎందరు చీకట్లలో మగ్గుతుంటే ఆ 'అంటిల్లా' అంతస్తులు వెలుగులు చిమ్ముతున్నాయో, కోట్లాది శ్రామికులు ఆడించిన రెక్కల ఫలితంగా పోగుబడ్డ సంపదకు అధిపతులెవరయ్యారో ఎప్పుడైనా ఈ మేథో మధనులు ఆలోచించారా! ఎవరు ఎవరికి ఉచితంగ ఇస్తున్నారో? ఎవరి బొజ్జలు నిండి పొంగిపొరలుతున్నయో చూడలేరా! ఇన్నియేండ్ల ఉచితాలు ఎవరి ఇండ్లలో పోగుబడ్డవో ఎరుగలేరా! ఎంతటి అనుచితం! ఎంత అజ్ఞానం! నీ కోసం నువ్విచ్చే నాలుగు మెతుకులు జీర్ణంకాక కొవ్వు పేరుకుపోతున్నదా! ఎంత మాట! ఎంత మాట! ఇంటిల్లిపాదీ కష్టం చేస్తున్నా రెండు పూటలా తిండిలేని వారెందరో ఉన్న దేశంలో తలక్రిందులుగా చూసి చేసే ప్రచారాలు ఇప్పటివే ఏంకాదులే! శ్రామికుల పొట్టలు కొట్టీ కొట్టీ వెనుకేసుకున్న పెట్టుబడిచలనం చతికిలపడి దీనంగా విలపిస్తుంటే, కాలిన కడుపుల మంటలు కనులెర్ర చేస్తుంటే శాంతి మంత్రాలు పాడింది ఎవరికోసం? ఎవరి దోపిడి కొనసాగడం కోసం! కుబేరుల కోసం సామాన్యులు సరైన తిండిలేక, భద్రతలేక, అల్లల్లడుతూ పని కోసం ప్రాధేయపడటం అవసరంగా వాళ్లు భావిస్తారు. ఎల్ అండ్ టీ పెట్టుబడిదారుడూ మన సుబ్రహ్మణియన్ కూడా అదే కోరుకుంటున్నాడు. ఉచిత సంక్షేమ పథకాల కారణంగా పనుల కోసం కార్మికులు వలసలు రావడం లేదని తెగ బాధపడిపోతున్నాడు. ఈయనకు మాత్రం స్థిరంగా ఉండే ఏర్పాట్లుకావాలి. కూలీలు వలసలు పోవాలి. న్యాయస్థానమూ పేదలకిచ్చే పథకాలపై మాట్లాడుతూ రేషనుపొందిన వాళ్లు పనులు మానేస్తున్నారని, పరాన్న జీవులవుతున్నారన్న వ్యాఖ్యలు చేయడం అనుచితం. ప్రభుత్వాలిచ్చే ఈ పథకాలతోనే జనం బతికేస్తున్నారా? ప్రపంచంలోకెల్లా ఈ దేశమే పోషకాహార లోపం కలిగిన దేశం. అనేక లక్షలమంది సామాన్యులు ఆకలికి గురవుతున్న దేశమూ మనదే. పొద్దున లేచినప్పటి నుండీ ఇంట్లో వెలకట్టని చాకిరి చేస్తున్న మహిళలపై ఫించను పథకాలతో సోమరులవుతున్నారనే వ్యాఖ్యలు వారిని అవమానపరుస్తున్నాయన్న బృందాకరత్ వ్యాఖ్యలు వాస్తవికమైనవి. మరి వీటి గురించి మాట్లాడరేమిటి? బడాబాబులకు లక్షల కోట్ల రూపాయలను ఉచితంగా మాఫీ చేస్తున్న ప్రభుత్వ తీరు వీరికేమీ కనపడలేకున్నదా! ప్రకృతి ఉచితవరమైన అడవులను, గనులనూ వేల వేల ఎకరాల భూమినీ ఉచితంగానే పొందుతున్న మహాబలుల గూర్చిన ప్రస్థావనే రాదు మన జ్ఞాన సంపన్నులకు. ఒక్కసారి ప్రభుత్వ లెక్కలు తీయండి. దేశంలోని పెట్టుబడిదారులకు ఉచితంగానే అందించిన ధనమెంత! చేసిన మాఫీ ఎంత? ఇచ్చిన భూమెంత? అప్పుడు గుండెలు బాదుకుని నోరెళ్ల పెట్టాల్సింది మీరే! ఉచితాలెవరికీ వద్దు. అందరూ పనిచేయాల్సిందే. పనికిదగ్గ ఫలితమూ పొందాల్సిందే. అందరికీ పని దొరకాల్సిందే. అందరికీ కడుపు నిండా తిండి, ఒంటికి బట్టా, ఉండేందుకు నీడ, విద్య, వైద్యం సమంగా లభించాల్సిందే. డెబ్బయి ఐదేండ్ల స్వాతంత్ర్యంలో ఇంక తిండికి, బట్టకు, గూడుకు నోచని జనమెందుకున్నారో యోచించండి. నిరుద్యోగం పెరుగుతూ, ఉన్న ఉద్యోగాలు పోతూ వేదనల పాలవ్వడం గురించి మాట్లాడరేం? సామాజిక పరిహారంగా ఇస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధికి ఆటంకమనడం అనుచితం. ఆలోచనా రహితం.